# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 26, నవంబర్ 2023 | 16 పేజీలు


## ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి



16లో...

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే బుల్లెట్ ట్రైన్ వేగంలా అభివృద్ధి



- తెలంగాణను కేసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారు
- కాంగ్రెస్, భారాస ఎజెండా ఒక్కటే
- వికాస్‌ను గెలిపించుకొని అయోధ్యకు రావాలని యోగి పిలుపు

వేములవాడ, ప్రభాతవార్త: డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణలో బుల్లెట్ ట్రైన్ వేగంలా అభివృద్ధి జరుగుతుందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా యోగి వేములవాడలో పర్యటించారు. వేములవాడ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బిజెపి అభ్యర్థి వికాస్ రావుకు మద్ధతుగా ప్రసంగించారు. యోగి సభాస్థలికి చేరుకోగానే యువకులు కేరింతలతో సభా ప్రాంగణం మారుమోగింది. 2లో...

# కాంగ్రెస్ తుఫాన్లో కేసిఆర్ కొట్టుకుపోవడం ఖాయం



- పదేళ్లు కేసిఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంది
- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీల అమలు
- తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, ఎకరానికి 15 వేల రూపాయల రైతు బంధు
- వేములవాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరిన రాహుల్ గాంధీ

2 లో..


వేములవాడ, ప్రభాతవార్త: కాంగ్రెస్ తుఫాన్‌లో కేసిఆర్ కొట్టుకుపోవడం ఖాయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. వేములవాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మద్ధతుగా రాహుల్‌గాంధీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ సర్కారు ప్రజల కళలను నాశనం చేసిందని, విద్యార్థుల భవిష్యత్‌ను పక్కన పెట్టి కుటుంబ భవిష్యత్‌ను చూసుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.

# ప్రచార హోరులో అభ్యర్థులు

- ఎత్తుకు పైఎత్తులతో వాగ్దానాలు
- ప్రధాన పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం
- ఉదయం గ్రామాల బాట, సాయంత్రం పట్టాణాలలో ప్రచారం
- ప్రచారాలకు మిగిలింది రెండు రోజులు మాత్రమే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ప్రచార హోరు రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో కాంగ్రెస్, బిఅర్ఎస్, బిజెపి పార్టీల నాయకుల వ్యూహాలు పన్నుతూ ఒకరిపై ఒకరు మాటలతో యుద్ధాలు చేస్తున్నారు. ప్రధాన పార్టీలు అభ్యర్థులు ఎంత ప్రచారాలు చేసిన ఓటర్ల నాడిని మాత్రం అంచానాలు వేయలేకపోతున్నారు.

2 లో..



# పోలింగ్‌కు పకడ్భందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



కరీంనగర్ ప్రభాతవార్త: ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల కొరకు పకడ్బంది చర్యలను చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. 16లో...

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే బుల్లెట్ ట్రైన్ వేగంలా అభివృద్ధి

మొదటి పేజీ తురువాయి..



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజరాజేశ్వర స్వామిని తలుచుకుంటూ వేములవాడ రావడం గొప్ప అనుభూతిగా ఉందని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. ముస్లిం ఓట్ల కోసం కెసిఆర్ ఎంఐఎంతో కలిసి నడుస్తున్నారని మాట్లాటడారు. బిఆర్ఎస్ కాంగ్రెస్‌తో కలిసి తెలంగాణ ప్రజలను దోచుకుంటుందని అన్నారు. గత 60 సంవత్సరాలుగా నీళ్ల, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజలను అన్ని పార్టీలు మోసం చేశాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే బ్రష్టాచార్ పార్టీ అని విమర్శించారు. 2017వ సంవత్సరం కంటే ముందు ఉత్తర ప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు జరిగేవని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాగానే ఆత్మహత్యలు లేవని అన్నారు. యూపిలో రెండు కోట్ల మంది రైతులకు కిసాన్ పథకం ద్వారా అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. నరేంద్ర మోడీ నిద్రిత వ్వంలో నయా భారత్ పేరుతో దేశం అన్ని రంగాల్లో



ముందుకు వెళ్తుందని అన్నారు. దేశంలోని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భారత దేశంలో ఎవరిపై దాడులకు దిగేది లేదని, అలాగని దాడులు చేస్తే వదిలేది లేదని అన్నారు. కరోనా టైంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా అయోధ్యలో రామాంజనేయ ఆలయ నిర్మాణం జరిగేదా అని అన్నారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫమలైందని అన్నారు. వేములవాడ వికాసం కోసం బిజెపి అభ్యర్థి వికాస్ రావును గెలిపించాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో వికాస్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకొని అయోధ్య రామ మందిరం ప్రారంభానికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, బిజెపి నియోజక వర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అశేష సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ తుఫాన్లో కేసిఆర్ కొట్టుకుపోవడం ఖాయం





మొదటి పేజీ తురువాయి..

మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య వికాసం, ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని మేనిఫెస్ట విడుదల చేశామని అన్నారు. పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి డబ్బులను బయటకు తీసి ప్రజలకు పంచుతామని అన్నారు. నరేంద్ర మోడీ, కెసిఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ అవినీతిలో ఇద్దరు భాగస్వామ్యులనే అన్నారు. మోదీ ప్రభుత్వం తన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసిందని, నా ఇంటిని కూడా ఖాళీ చేసేందుకు పూనుకుందని మండిపడ్డారు. దేశ సంపదను ప్రధాని మోడీ తన స్నేహితులకు దోచి పెడుతున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక రెండు లక్షల కొలువులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని



రాహుల్ గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదలకు హామీ ప్రకారం ఇల్లు కట్టించలేదని, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో, మిషన్ భగీరథలో కుంభ కోణాలు జరిగాయని ఆరోపించారు. రైతుల భూముల దోపిడీకి పాల్పడ్డారని, దేశంలోనే ఎక్కువ నిరుద్యోగం తెలంగాణలో ఉందని అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని.. ఇంత జరుగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల రుణ మాఫీ 24గంటల్లోపు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రచార హోరులో అభ్యర్థులు

మొదటి పేజీ తురువాయి..

జగిత్యాల జిల్లాలో మూడు నియోజక వర్గాలు ఉండగా మూడు ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులకు పోలింగ్ తేది సమీపిస్తుండడంతో అలజడి మొదలై వ్యూహాలు రచిస్తూ ప్రచారానికి పదును పెడుతూ ఓటర్లను అక్కున చేర్చుకోవడానికి నానాతంటాలు పడుతున్నారు.ప్రజా ప్రతినిదులు, రాజకీయ పార్టీల నాయకులు ప్రతి విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేయడంతో పాటు,అభ్యర్థుల ప్రచారాలు, పోస్టర్లు, వాల్ రైటింట్ తదితరాలను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో మూడు నియోజక వర్గాలు ఉన్నాయి.అందులో జగిత్యాల,కోరుట్ల, ధర్మపురి,నియోజక వర్గాలు, జగిత్యాల నియోజకవర్గంలో ఓటర్లు 2, 31,468, అందులో మగ 1,11,720, ఆడ 1, 19, 7,28, , కొరుట్ల 2, 40.855, , మగ 1,15,07, ఆడ 1,25,824, , ధర్మపురి 2, 26,880, మగ 1,11, 172, ఆడ1, 15, 702 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, ధర్మపురి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజక వర్గా అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావులు ప్రజలలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను అవకాశంగా తీసుకోని రాష్ట్రంలో అభివృద్ధి తక్కువగా జరిగిందని అవినీతి ఎక్కువగా జరిగిందని, రాష్ట్రం అప్పుపాలు అయిందని, ఉద్యోగాలు లేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అనేక విషయాలు ప్రచారంలో ఓటర్లకు తెలుపుతూ ప్రచారంలో దూసుకు పోతున్నారు. బిఆర్ఎస్ జగిత్యాల నియోజక వర్గ అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్, ధర్మపురి కోప్పుల ఈశ్వర్, కోరుట్ల వైద్యులు సంజయ్‌లు బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులు చెప్పుకుంటూ మళ్లీ అవకాశం ఇస్తే ఇంక ఎంతో అబివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నారు.బిజెపి జగిత్యాల అభ్యర్తిగా బొగ శ్రావణి, కోరుట్ల దర్మపురి అరవింద్, ధర్మపురి అభ్యర్థిగా ఎస్ కుమార్ బిజెపి ఇచ్చిన మాట తప్పదని రాష్ట్రంలో బిసి సిఎంను చేస్తామని, విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రజాస్వామ్య పాలన అందిస్తామని తెలుపుతూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి వారి కూతుళ్లను, కోడుకులను, కోడళ్లను, తమ్ముళ్లను, మరదల్లను, ప్రచారాలలో ఇంటింటా తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్తిస్తున్నారు. కాగా గత పది రోజుల నుండే పట్టణ, గ్రామాలలో మద్యం, విందులు గత 10 రోజుల నుండి విచ్చవిడిగా నడుస్తున్నాయి. అంతే కాకుండా పట్టణాలలో, గ్రామాలలో ప్రదాన పార్టీలు సమావేశాలు, మిటింగులు, కార్నర్ మిటింగులు పెట్టగా అనేక మంది వస్తున్నారు. వారు ప్రతి సమవేశానికి, ప్రతి కార్నర్ మిటింగుకు వచ్చిన వారే ఇతర పార్టీల మీటింగులకు కూడా వెళ్తున్నారు. కాగా ప్రతి పార్టీ 200, నుండి 500 వరకు డబ్బులు ఇచ్చి తెప్పించుకుంటున్నారు. పెద్ద మిటుంగులు, కార్నర్ మిటింగులను, బిఆర్ఎస్ ప్రతి ఒక్కరికి 500, కాంగ్రెస్ 200, బిజెపి 200, బిఎస్పి 100 రూపాయలు అందజేస్తున్నారు. వాటితో పాటు కొన్ని పార్టీలు ఏర్పాటు, బోజనం ఏర్పాటు చేసి పంపిస్తున్నారు.ప్రధాన పార్టీల నాయకులు మహిళ సంఘాలను,బిడి టెకే దారులను,కుల సంఘాలతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ మా పార్టీని గెలిపిస్తే కల సంఘానికి భూమితో పాటు భవన నిర్మాణానికి డబ్బులు అందిస్తామని,ఇంకా అనేక హామీలి ఇస్తున్నారు.ఇందులో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి,మాకు మద్దతు తెలిపి గెలిపిస్తే మిమ్మల్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీలిస్తున్నారు.ప్రధాన పార్టీలు యువకులను,కుల సంఘాలను చేరికల విషయంలో ఒత్తిళ్లు తెచ్చి మా పార్టీలోనే చేరాలని బంధవుల నుండి మిత్రుల నుండి ఒత్తిళ్ల తెస్తూ,పదవులు ఇస్తామని,డబ్బులు ఇస్తామని హామీలు ఇస్తూ పార్టీలో జాయిన్ చేసుకుంటున్నారు.అందులో బిఆర్ఎస్ పార్టీ చేరికలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పలువురు పేర్కొంటున్నారు.మూడు నియోజక వర్గాలలో బిఆర్ఎస్ పార్టీ ఎక్కువ ఖర్చు చేస్తుండగా, కాంగ్రెస్‌కు మాత్రం గ్రామాలలో చందాలు వేసుకోని ప్రచారానికి వచ్చిన వారికి కూలి డబ్బులు అందజేస్తున్నారు. కాగా ప్రదాన పార్టీల అభ్యర్థులు ఉదయం 6 గంటలకే గ్రామాల బాట పట్టి ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రచారాలు, ఇంటింటికి తిరగడం, కార్నర్ మీటింగులు పెట్టడం, మధ్యాహ్నం గ్రామాలలో బోజనం చేస్తున్నారు.సాయంత్రం పట్టణాలలో రాత్రి 10 గంటల వరకు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఇంత ప్రచారాలు, ఇంటింటికి తిరుగుతూ మిటింగులు, కార్నర్ మిటుంగులు పెడున్నారు. అనేక హామీలతో మాకు మద్దతు ఇచ్చి గెలిపిస్తే కుల సంఘాలకు భూములు కొనిస్తాం, భవనాలు నిర్మించి ఇస్తాం అంటు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు డబ్బులు ఆశ చూపడంతో పాటు, మా ప్రభుత్వం వస్తుంది మీకు మంచి పదవులు ఇస్తాం అంటూ పార్టీల నుండి జాయిన్ చేసుకుంటున్నారు.కొందరు మాత్రం ఒత్తిళ్లకు భరించలేక పార్టీలు మారుతున్నామని పేరుకే తిరుగడం జరుగుతుందని మాకు ఇష్టమున్న పార్టీకి మద్దతు తెలిపి గెలిపించుకుంటామని పలువురు పేర్కొంటున్నారు.మద్యం, విందులు ఏర్పాటు చేసినప్పటికి ఓటరు నాడి అంతు పట్టడం లేదని ఆయా పార్టీల నాయకులే పేర్కొనడం విచిత్రంగా ఉంది.ఇంటికెల్లి తెలిపిన ప్రతి పార్టీల నాయకులకు,అభ్యర్థులకు మీకే మా మద్దతూ, ఓటు అంటున్నారు కాని ఓటరు నాడి అంతు చిక్కడం లేదని అభ్యర్థులు పేర్కొనడం గమనార్హం. కాగా ప్రచారాలకు ఇంకా 2 రోజులు సమయం ఉన్నది.కాబట్టి అభ్యర్థులలో నిమిష నిమిషం వృదా చేయకుండా ఒకరికంటే ఒకరు వ్యూహాలు పన్నుతూ ఓట్లు సాదించు కోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికి ఓటరు మాత్రం నీకే నా ఓటు వేస్తానని పూర్తిగా హామీ ఇవ్వక పోవడంతో అభ్యర్థులు ఓటరు నాడి అంతు పట్టడం లేదని సమాలోచనలో ఉన్నారు.

# ఎమ్మెల్యే చందర్ అవినీతి వల్ల రామగుండం అభివృద్ధి చెందలేదు

- బిఆర్ఎస్ పాలనలో పారిశ్రామిక ప్రాంతం నిరాధారణకు గురైంది
- గోదావరిఖని నుంచి వలస పోతున్న యువకులు
- ఆరు గ్యారెంటీలతో సమర్ధవంతంగా పరిపాలన
- విలేకరుల సమావేశంలో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పారిశ్రామిక ప్రాంతం బిఆర్ఎస్ పాలనలో వివక్షకు గురైందని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆరోపించారు. స్థానిక శాసన సభ్యులు కోరుకంటి చందర్ పాల్పడిన అవినీతి వల్ల పార్టీ అధిష్టానం ఈ ప్రాంతం అభివృద్ధిపై అంతగా ఆసక్తి కనవరచలేదని ఆయన తీవ్రంగా ఆరోపించారు. శనివారం సాయంత్రం ఆయ న గోదావరిఖని పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల స మావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చందర్ గడిచిన కాలమంతా స్వార్థ ప్రయోజనాల కోసం అధికారాన్ని ఉపయోగించారని మక్కాన్‌సింగ్ ఆరోపించారు. అందుకే శుక్రవారం సిఎం కెసిఆర్ సభ సక్సెస్ కాలేదని ఆయన ఆరోపించారు. సిఎం సభ ఇంత తక్కువ స్థాయి ప్రజలు హాజరు కావడం ఇదే మొదటి సారి అని ఆయన అన్నారు. అందుకే నిన్న గోదావరిఖని సింగరేణి స్టేడియంలో జరిగిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని అబద్ధాలే మాట్లాడారని, సిఎం కెసిఆర్ మాటల్లో ఎలాంటి కొత్తదనం లేదని, రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ రామగుండంను సమస్యల గుండంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి అప్పుల ఊబిలో చిక్కుకుందని సిఎం కెసిఆర్ అసత్యపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. సింగరేణి నష్టాల్లో ఉన్నప్పుడు బిఐఎఫ్ఆర్ నుంచి బయటకు తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, అందులో అప్పటి కేంద్ర మంత్రి కాక వెంకటస్వామి కృషి ఉందని గుర్తు చేశారు. అలాగే రామగుండం కార్పొరేషన్‌కు వందల కోట్లు ఇస్తున్నామని ప్రకటనలకే పరిమితమయ్యారు తప్ప అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి చెప్పలేకపోయారని అన్నారు. రామగుండం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# నేరాలు-దారుణాలు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో నీలవేణి విష్ణు, కనకం రమణ ఇద్దరు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా, శనివారం ఇదే గ్రామానికి చెందిన పార్నంది కిషన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కక్క కుటుంబానికి రూ.2వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రామంచా ప్రవీణ్, కల్వల రవి, నేలవేణి లక్ష్మణ్, అంతడుపు మల్లేశ్, నెలవేణి రామస్వామి, నీలవేణి నర్సిం గరావు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల నియమావళికి తగినట్లు మైక్రో అబ్జర్వర్ల విధులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ పరిధిలోని ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రామగుండం రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో మైక్రో అబ్జర్వర్లచే సమావేశం ఏర్పాటు చేశారు. నియోజక వర్గ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు గాను 32 మంది మైక్రో అబ్జర్వర్లు నియమించబడ్డారని ఆర్ఓ తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు తమ విధులను చాలా క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ప్రతిక్షణం, అప్రమత్తంగా ఉంటూ సజావుగా ఎన్నికల పోలింగ్ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు, పోలింగ్ ప్రక్రియకు , ఓటర్లకు భంగం కలిగించే సందర్భం ఏర్పడిన వెంటనే సంబంధిత సెక్టార్ అధికారికి గానీ, ఆర్ఓ కార్యాలయంలో గానీ వెంటనే సంప్రదించాలని లేదా, తమను సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 8333894668, ల్యాండ్ లైన్ నెంబర్ 08728-293166లను తెలియజేస్తూ ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే సంప్రదించి సమాచారం ఇవ్వాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, ఎఆర్ఓ కుమారస్వామి, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

- బీజేపీలో 100 మంది యువకులు చేరిక
- బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్

మానకొండూర్, ప్రభాతవార్త :






ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చ అసెంబ్లీకి పంపిస్తే నిమోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెపల్లి మోహన్ కోరారు. శనివారం మానకొండూర్‌లోని కొండపల్కల, తిమ్మాపూర్ మండలపరిధిలోని నల్లగొండ, మొగిలిపాలెం, రేణిగుంట, పర్లపల్లి గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ ప్రచారాన్ని జోరుగా చేశారు. ముందుగా గ్రామాల్లోకి విచ్చేసిన ఆరెపల్లి మోహన్‌కు మహిళలు మంగళ హారతులతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలకు ప్రజలు ఆకర్షితులైవుతున్నారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 100మంది యువకులు బీజేపీ పార్టీలో చేరినట్లు తెలిపారు. బీజేపీ పార్టీకి ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆరేపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీశ్వరచారి, రాపాక ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు దూలం కిరణ్, శీలం కుమార్, ప్రదీప్‌యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీతా కార్మికుడు మృతి..

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని చీకట్ల బుచ్చయ్య అనే గీత కార్మికుడు తాటిచెట్టుపై నుండి పడి మృతి చెందాడు. శనివారం వృత్తిలో భాగంగా ఉదయం తాటి వనంలోకి వెళ్ళి తాటిచెట్టు ఎక్కుచుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నఉండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రతిరోజు ఉదయం 10 గంటల వరకు ఇంటికి వచ్చే బుచ్చయ్య 10 గంటల సమయం గడిచిన ఇంటికి రాకపోవడంతో తన భార్య ఎల్లమ్మ ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో 12 గంటల సమయంలో చుట్టుపక్కల వారి సహాయంతో తాటి వనంలోకి చెట్ల వద్ద చూడగా అక్కడ ఒక తాటి చెట్టుకింద పడి తన భర్త మరణించి ఉన్నాడు. నా భర్త ప్రతిరోజు మాదిరిగా కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారిపడి మరణించాడు. కాగా బుచ్చయ్య మృతిపై తగు విచారణ జరిపి చట్ట ప్రకారం చర్య తీసుకోగలరని కోరుతూ బుచ్చయ్య భార్య ఎల్లమ్మ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సీమా ఫార్వీన్ తెలిపారు.

## బిఆర్ఎస్ కు మద్ధతుగా కుటుంబ సభ్యులతో పాటు నేతల ప్రచారం..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ తమ్ముడు ప్రతీక్ రెడ్డితో పాటు అతని సతీమణి నిశిత, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత ఆధ్వర్యంలో కోర్కల్, కిష్టంపేట గ్రామాల్లో అన్న కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎలబాక లో జడ్పిటిసి వనమాల సాధావ రెడ్డి, సర్పంచ్ కాంతా రెడ్డి ఆధ్వర్యంలో తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కి మద్ధతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేసీఆర్ తమ పదవి కాలంలో చేసిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత చేసే పథకాలపై వివరించారు. వీణవంక మండలంలోని ఘన్ముకుల లో ఆ గ్రామ ప్రజా ప్రతినిధులు, ఎంపిటిసి నాగిడి సంజీవా రెడ్డి, సర్పంచ్ సునీతా మల్లారెడ్డి, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డితో తదితరులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు.

# గల్ఫ్ కార్మికులను మోసం చేసింది బీజేపీ

కోరుట్ల, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్రంలోని గల్ఫ్ కార్మికులందరినీ మోసం చేసింది భారతీయ జనతా పార్టీయని ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ బెహ్రాన్ అధ్యక్షుడు సతీష్ రాధారపు, కార్యదర్శి సుమన్‌లు అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లిన వారిలో కోరుట్ల నియోజకవర్గ వాసులు చాలా ఉన్నారని, గత 9సంవత్సరాల్లో బీజేపీ ప్రభుత్వం అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మోసం చేశారన్నారు. ముఖ్యమ ంత్రి కేసీఆర్, ఎమె ల్సీ కవితలు చాలా సందర్భాల్లో కేంద్ర నాయకులను కలిసి కనీస వేతనాలు కల్పించాలని, పిలిఫిన్స్ తరహా చట్టాలను తీసుకురావాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు సరైనా ఉపాధి, వ్యవసాయానికి సాగునీరు లేకపోవడంలో గల్ఫ్ దేశాలకు వలసలు పోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్, బీజేపీలేనన్నారు. బీజేపీ ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా బీజేపీ ఎమె ల్యే అభ్యర్థి అరవింద్ గల్ఫ్ కుటుంబాల మీద కపట ప్రేమలు చూపుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేసి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు రత్నాకర్, సతీష్, మారుతి, సుభాష్, ప్రహ్లాద కిశోరే, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి ఎంపికైన కవి రవీంద్రాచారి

ఓదెల, ప్రభాత వార్త:



తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సాంస్కృతిక సంగీత, సాహిత్య, నృత్య సమ్మేళనం - 2023 సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన బ్రహ్మోండ్లపల్లి రవీంద్రాచారి సాహితి రంగంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు, రివార్డులు అందుకున్నం దుకు గాను విశిష్టమైన కృషి చేసినందుకు తెలుగు, వెలుగు వారు డాక్టర్ సి. నారాయణ రెడ్డి జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ చార్యులు, జాతీయ కన్వీనర్లు శ్రీ డాక్టర్ రంగిశెట్టి రమేష్, బ్రహ్మశ్రీ డాక్టర్ వలబోజు మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 10న బాలోత్సవ్ భవన్ విజయవాడలో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతలు మీదుగా జాతీయ పురస్కారాన్ని అందజేయనున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు రవీంద్రాచారి కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీకి రాజీనామా చేసిన పట్టణాధ్యక్షుడు శేఖర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్ బీజేపీ పార్టీకి, అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పట్టణాధ్యక్షునిగా కొనసాగుతూ విధి నిర్వహణను సక్రమంగా నిర్వర్తిసు_న్నానని, అసెంబ్లీ ఎన్నికలో పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కనీసం ప్రజాప్రతినిధులను కూడా చూడకుండా చులకన చేస్తున్నాడన్నారు. తమ వార్డుల్లో కనీసం ఉచ్చరించకుండా చేయడం, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న కార్యకర్తలకు కనీస మర్యాద ఇవ్వకపోవడం నచ్చ లేక రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించానన్నారు.

## చట్టాలపై మహిళలకు అవగాహన

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రంలో శనివారం మం డల సమైక్య భవనంలో మహిళలకు చట్టాలపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలు చట్టాలు మహిళా సాధికారిక సఖీసేవలపై హెల్ప్ లైన్ నంబర్లతో పాటు మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై చట్టాల ద్వారా న్యాయం పొందే వివరాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో ప్రజలకు ఓటు హక్కుపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం తిరుపతి మహిళా సాధికారిక కేంద్ర కోఆర్డినేటర్ దయ అరుణ, ఫైనాన్స్ ఎస్ సంధ్య, అంగన్వాడి కార్యకర్త జ్యోతి లతో పాటు ఈసీ మెంబర్లు వివో లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ముమ్మర ప్రచారం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ కు మద్దతుగా శనివారం కాంగ్రెస్ నేతల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతు రుణమాఫీ, 108, ఇందిరమ్మ ఇండ్లు లాంటివి ప్రవేశా ఎట్టారు. రేపు మా పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ లను అమలు చేస్తోందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాధరపు రామ్ చందర్, మాజీ విండో చైర్మన్ శంకర్, నారాయణ, మాజీ సర్పంచులు తాళ్ళపల్లి సమ్మయ్య, పానుగంటి మధుకర్, మాజీ ఉప సర్పంచ్ దుర్గం బిక్షపతిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాసరి గెలుపు కోసం విస్తృత ప్రచారం

ఎలిగేడు, ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రరెడ్డి గెలుపు కోసం నాయకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య, మాజీ ఎంపిపి కవ్వంపల్లి లక్ష్మీ దుర్గయ్యలు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. లాలపల్లి, ధూళికట్ట గ్రామాల్లో ఇంటింటికి తిరిగి మరోసారి దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తోడాపటు అందించాలని ఓటర్లను కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రయోజనాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగయ్యే విధంగా పాలన సాగిస్తుందని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, మారం కొమురయ్యయాదవ్, బసంపల్లి వినోద్ బంగ్లా శ్రీనివాస్, కవ్వంపల్లి సాయి, నాత్యరి పోచయ్య, కవ్వంపల్లి రాజేశం, డింగి రాజు, గీస మహేందర్, మెరుగు రాజు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దేవ శ్రీనివాస్, ఇరుగురాల ప్రశాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




## ప్రగతి స్కూల్‌లో విద్యార్థులచే ఎన్నికల నిర్వాహణ

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో అధ్యక్ష, ఉపాధ్యక్ష, క్రీడా కన్వీనర్ పదవులకు ఎన్నికల నిర్వాహణ చేపట్టారు. ఒక్కో విభాగంలో ముగ్గురు విద్యార్థులు పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికల నిర్వాహణలో 6నుండి 10వ తరగతి విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకొని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు కూడా ఎన్నికలపై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో నో బ్యాక్‌డే సందర్భంగా శనివారం ఎలక్షన్ ప్రక్రియ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న బాపురెడ్డి

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామానికి చెందిన బత్తిని శ్రీకాంత్‌గౌడ్ చిన్న వయసులో ఇటీవల మరణించడంతో, ఆయనకు భార్యతో పాటూ, ఇద్దరు పిల్లలున్నారు. ఆర్థిక భారంతో పిల్లల పోషణ ఇబ్బందిగా మారడంతో పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి రూ. లక్ష ఆర్థిక సహాయం పిల్లల పేర బ్యాంక్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి, బాండ్ అందించారు.

## వెటర్నరీ కళాశాలను సందర్శించిన కేరళ స్కూల్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణ శివారులోని పెద్ద గుండు సమీపంలోని వెటర్నరీ కళాశాలను బ్యాగ్‌లెస్ సందర్భంగా స్థానిక కేరళ హై స్కూల్ విద్యార్థులు సందర్శించారు. కళాశాలలో వైద్యవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో మాట్లాడి, అక్కడ ఉన్న ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం కళాశాల డీన్ మాధవరావు విద్యార్థులకు కళాశాల పరిసరాలను, ప్రయోగాలను, విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, చైర్మెన్ ఎంఎ.హాది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా విస్తృత ప్రచారం

వెల్గటూర్,ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కుమ్మరిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ కొప్పుల విద్యాసాగర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు.గ్రామంలో ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏండ్లలో చేసిన అభివృద్ధిని, నూతనంగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో చేర్చిన అంశాలను ప్రజలకు వివరిస్తూ ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకు ఓటేసి మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు.గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల మల్లేష్,మాజీ సర్పంచ్‌లు ముచ్చర్ల మల్లయ్య,జక్కుల రామన్న,జక్కుల లచ్చయ్య, జక్కుల అంజయ్య, ఎర్రం పోచమల్లు,గుండ గంగారాం, జక్కుల మల్లేష్,ఎర్రం గట్టయ్య,జక్కుల వెంకయ్య,గుండ రాయలింగు,జక్కుల చిన్నయ్య, బోగ శంకరయ్య, చిలివేరు సత్తయ్య,పెద్దోల్ల రాజేష్,పెద్దోల్ల సత్తయ్య,ఎల్లంలు చిన్న మొండయ్య,సంఘ చిరంజీవి,పెద్దోల్ల మల్లయ్య,పెద్దోల్ల నర్సయ్య, జక్కుల శ్రీను,జక్కుల పోచమల్లు, జక్కుల చంద్రయ్య,జక్కుల చెందు,ద్యాగటి నారాయణ, నల్లూరి రవి,రాం రమేష్,వడకపురం చంద్రయ్య,రాజేంధర్,బీస ముజ్జయ్య,కొప్పుల రాజీవ్,కొప్పుల లచ్చయ్య,కొప్పుల రాజేశం, కొప్పుల మురళి,కొప్పుల మీనయ్య,ముచ్చర్ల ఐలయ్య,అల్లె కుమార్,అల్లె గంగన్న,అల్లె కొమురయ్య,కొప్పుల చంద్రయ్య,కొప్పుల లక్ష్మయ్య, కొప్పుల రాజశేఖర్,చిలివేరు లింగయ్య,కొప్పుల హనుమయ్య,వేల్పుల అశోక్,వేల్పుల పోచయ్య, కొప్పుల ముత్తయ్య,కొప్పుల వేములవాడ,కొప్పుల ఎల్లయ్య,ఎర్రవేని గంగయ్య,ఎర్రవేని అంజయ్య, జక్కుల రాజయ్య,జక్కుల మల్లేష్, జక్కుల గంగయ్య,కొప్పుల వెంకయ్య,జక్కుల దశరథం, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి నా నేస్తం ట్రస్ట్ అండ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు మేమున్నామని ముందుకు వచ్చి ఆదుకోవడంలో నా నేస్తం ట్రస్టు ముందుంటుంది. ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన దేవరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెంది వారి తల్లి అనాథగా మారడంతో శనివారం నా నేస్తం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి వెంగల్ దాస్ అశోక్ ట్రస్ట్ ఆర్గనైజర్ వీరగోని లక్ష్మీనారాయణగౌడ్‌ని,మృతుని తల్లి అనసూర్యలు పరామర్శించి 2000 నగదుతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలసాని పరుశరాములుగౌడ్,దేవా అనిల్,రమేష్‌ను పాల్గొన్నారు.

## కోటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు

వెల్గటూర్,ప్రభాతవార్త :



కోటిలింగాలలోని శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ధర్మపురి అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్ర,జిల్లా పోలీస్ పరిశీలకులు వివేకాననాద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో కాంతరెడ్డి వారిని శాలువాతో సత్కరించారు.ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పదిరె నారాయణరావు,ఈవో కాంతరెడ్డి,ఎమ్మార్వో శేఖర్,ఎంపిడివో సంజీవరావు,ఎస్సై శ్వేత,ఆర్ఐ రాజేశ్వరి,ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో శనివారం గ్రామ గౌడ కులస్తులతో,మండల ఆర్ఎంపి,పిఎంపి వారితో మాజీ మంత్రి రాజేశంగౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్ సమావేశమయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థి డా.సంజయ్ కుమార్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారిని కోరారు.

## నేడు జగిత్యాలకు సిఎం కెసిఆర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం సిఎం కెసిఆర్ జగిత్యాలలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న గీతా విద్యాలయం మైదానంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు.ఈ సభకు సిఎం కేసిఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు.సిఎం కెసిఆర్ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన రాజ్యసభ ఎంపి దామోదర్‌రావు,ఎమ్మెల్సీ ఎల్.రమణ.జగిత్యాల జిల్లా కేంద్రంలో జరగనున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాజ్యసభ ఎంపి దామోదర్‌రావు,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి రాజేశంగౌడ్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్‌లతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రజా ఆశీర్వాద సభకు జగిత్యాల నియోజకవర్గం లోని ప్రజల అధిక సంఖ్యలో తరలిరావాలని పేర్కొన్నారు.జగిత్యాల నియోజవకర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.సభకు భారీగా తరలించడానికి సన్నాహాలు చేస్తున్నారు.సిఎం పాల్గొని ప్రజా ఆశీర్వాద సభకు జగిత్యాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి అనేక మందిని తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.



# జగిత్యాల వార్త



## కొప్పుల ఈశ్వర్ అధిక మెజార్టీతో గెలిపించాలని ఎండపల్లి మండలం ఎస్సీ కాలనీలో ప్రచారం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండల గ్రామంలో మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎస్సీ కుల సంఘాల నాయకులను ప్రజలను మహిళలను,యువకులను కలవడం జరిగింది. ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు,దళితబంధు పథకం ద్వారా దళిత కుటుంబాలలో వెలుగు నిండుతుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ చొప్పదండి బుచ్చి లింగయ్య,గౌరి చిరంజీవి,దీకొండ నారాయణ,దేవి నాగేంధర్,నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ఓటు అడుగుతున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలంలో కొత్తపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేజ్ ప్రెసిడెంట్ ఇంటింటి ప్రచారంలో ధర్మపురి నియోజకవర్గ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో గడపగడప తిరుగుతూ లక్ష్మణ్‌కుమార్‌కు ఓటు వేయాలని అధిక సంఖ్యలో వచ్చి చేతి గుర్తుకు ఓటు వేయాలని,చెబుతున్న నాయకులు గ్రామ అధ్యక్షుడు గుర్రాల శ్రావణ్‌రెడ్డి,బిసి సెల్ ధర్మపురి నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ పోలోజు శ్రీనివాస్,సీనియర్ నాయకుడు రావు సుగ్రీవరావు,దాసరి భూమయ్య,పొన్నం రాములు,తాటికొండ కిషన్‌రావు,మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు గడప గడప ప్రచారం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో గడపగడప ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల అభివృద్ధి పనులు గురించి చెబుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేయాలని ఓటరు మహాశయులను ఓటు వేయాలని చెబుతున్న నాయకులు రామడుగు రాజేష్,గంగధరి రాజేశం,బూరగడ్డ సంతోష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఓలపు రాజబాపు

కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఓలపు రాజబాపు, యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రయ్యలు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, గడ్డం కొమురయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, జియ్యరి మల్లేష్, బల్ల సమ్మయ్య, చిలువేరు రూపేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందింది

**-ఎమ్మెల్యే నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ఉంచారు**
**-మళ్ళీ కారు గుర్తుకే ఓటు వేసి అభివృద్ధికే పట్టం కట్టండి**
**-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



డా.కల్వకుంట్ల సంజయ్‌తో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కంటే సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించారాని మళ్ళీ కారు గుర్తుకే ఓటు వేసి అభివృద్ధికే పట్టం కట్టాలని డా.కల్వకుంట్ల సంజయ్‌ని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. శని వారం పట్టణంలోని 18, 24,26వ వార్డులలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌తో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో అత్యధిక అభివృద్ధి జరిగిందని 60ఏళ్ళ పాలించిన వారు ఏమి చేయలేనిది తొమ్మిది నెలల్లో కెసిఆర్ ప్రభుత్వం చేసిందని ప్రజలు దానిని అవగాహన చేసుకుని కారు గుర్తుకే ఓటు వేసి కల్వకుంట్ల సంజయ్‌ని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఏమి అందలేని అరకొర సంక్షేమ పథకాలే తప్ప పూర్తి స్థాయిలో ఏ సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మెన్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, మాజీ జడ్పి చైర్మెన్ తుల ఉమ, సాంబారి ప్రభాకర్, కౌన్సిలర్ ఇంచార్జి, నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కోరుట్లలో బిజెపి ఖాళీ

**-కమలం పార్టీ కకావికలం...బిజెపి పార్టీకి కోలుకోలేని దెబ్బ**
**-ఎమ్మెల్సీ కవిత సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి ముఖ్య నేతలు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :




కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి పార్టీకి భారీ షాక్ తగిలింది. బిజెపికి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు, టౌన్ అధ్యక్షుడి తో ఇద్దరు కౌన్సిలర్లు, టౌన్ అధ్యక్షుడితో పాటు దాదాపు 200 మంది నాయకులు పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరడం బిజెపిని కుదుపుకు దింపింది. కోరుట్లలో బిజెపి ఖాళీ అయిన పరిస్థితి కనిపిస్తోంది. బిజెపి పార్టీకి చెందిన అత్యంత కీలకమైన నాయకులు, కోరుట్ల టౌన్ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీత, 12వ వార్డు కౌన్సిలర్ అలేఖ్య, ఆమె భర్త మురళి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమక్షంలో శనివారం రోజున గులాబీ కండువా కప్పుకున్నారు. అంతేకాకుండా బిజెవైఎం మెట్‌పల్లి టౌన్ అధ్యక్షుడు పసునూరి అనంద్, యూసుఫ్‌నగర్ మాజీ సర్పంచ్‌లు శంకర్, రాజు, వార్డు సభ్యుడు జాఫర్‌తో పాటు వారి వెంట దాదాపు 200 మంది యువకులు కూడా చేరారు.

### కమలం పార్టీ కళావికలం...

భారీ సంఖ్యలో ముఖ్యనేతలు మొత్తం బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో బిజెపి పార్టీలో చేరడంతో బిజెపి పార్టీ కళావికలమైంది. నియోజకవర్గంలో బిజెపికి ముఖ్యమైన నాయకులు బిఆర్ఎస్‌లో చేరడంతో ఆ పార్టీకి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కోరుట్ల, మెట్‌పల్లి టౌన్‌లతో పాటు పరిసర గ్రామాల్లో రాజకీయం పట్టు ఉన్న ఈ నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడం వల్ల ఇక కోరుట్లలో బిజెపి ఖాళీ అయినట్లుందని అంటున్నారు. అయితే ముఖ్య నాయకులు మాకుమ్మడిగా పార్టీ మారడం పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్లుయింది. బిజెపిలో క్రీయాశీలకంగా ఉన్న ఈ నాయకుల ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. అలాంటి వారు పార్టీకి మారడం బిఆర్ఎస్‌కు కలిసోచ్చే ఆంశం.

# బిఆర్ఎస్, బిజెపిలు రెండు ప్రజా దోపిడి పార్టీలే

**-తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం**
**-చేతి గుర్తుకు ఓటు వేసి జువ్వాడికే పట్టం కట్టాలి**
**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు విజయశాంతి**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు ప్రజా దోపిడి పార్టీలేనని తెలంగాణ రాష్ట్రంలో కాం గ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు విజయశాంతి పేర్కొన్నారు. శని వారం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు పాల్గొన్న విజయ శాంతి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మోస పూరిత వాగ్దానాలతో ఎన్నికల బరిలో దిగాయని పేర్కొన్నారు. షుగర్ ఫ్యాక్టరీని పున: ప్రారంభిస్తానని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన సిఎం కెసిఆర్ మాట ఎందుకు నిలబెట్టులేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. ఇటీవల కోరుట్ల నియోజకవర్గంలో నిర్వహించిన బిఆర్ఎస్ సభలో షుగర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభంపై ఒక్క మాట చెప్పకపోవడం చెరుకు రైతులను, కార్మికులను మోసం చేయడమేనన్నారు. బిఆర్ఎస్ పాలనలో పేపర్ల లీకేజి, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాళేశ్వరం ప్రాజెక్టు కంటి కోట్ల కమీషన్‌లు కల్వకుటుంబం దోచుకున్నారాని...కల్వకుంట్ల కుటుంబం కాదది కమీషన్ల కుటుంబం అని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని నిరుద్యోగ సమస్యలు, రైతుల ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలలో అహంకార పూరిత నాయకులే తప్ప అభివృద్ధి చేసే నాయకులు లేరని ప్రజలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మవద్దని సిఎం కెసిఆర్ కూతురైన కవితపై లిక్కర్ కేసు నమోదు అయిన కూడా కేసు ఎందుకు బిజెపి ముందుకు సాగనివ్వడం లేదని ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్‌లు ఒక్కటేనని కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు, కొమొరెడ్డి కరంచంద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## తమ్ముడు సంజయ్‌కే ఓటు వేసి గెలిపించండి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



నా తమ్ముడు డా.కల్వకుంట్ల సంజయ్‌కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కుమార్తె డా.కల్వకుంట్ల సమతారావు ప్రజలను అభ్యర్థించారు. శనివారం మండలంలోని డబ్బా, గోధూర్ గ్రామాలలో శనివారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ గత కొన్ని సం.లుగా ఎమ్మెల్యేగా నాన్న విద్యాసాగర్‌రావు కోరుట్ల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్‌ని గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కంఠం భారతి, ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచ్‌లు లింగంపల్లి గంగాధర్, సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపిటిసి దేశెట్టి శాంతి, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, నాయకులు కంఠం రమేష్, జాజాల జగన్‌రావు, పురుషోత్తం, దెశెట్టి జీవన్, తోకల డేవిడ్, కోటి ఆరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు విజయానికి సూచికలు

**-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు రాబోయే విజయానికి సూచికలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. శనివారం మెట్‌పల్లి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమక్షంలో బిజెవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు పసునూరి ఆనంద్‌తో సహా పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు కవిత మాట్లాడుతూ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిజెపి, కాం గ్రెస్‌లు ఎంత మాయ మాటలు చెప్పినా ప్రజలు అభివృద్ధి గుర్తిస్తారాని మళ్ళీ కారుకే ఓటు వేస్తారాని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలి

దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త

ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పీజీతండా గ్రామం నుండి. వివిధ పార్టీలకు చెందిన పలువురు పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా పాటుపడాలన్నారు. సర్పంచ్ మంగమ్మ, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ మంగమ్మ, నాయకులు రమేష్, శ్రీనివాస్, రాజశేఖర్, రాంధన్, రవి, సల్మాన్, సరియా, బావ్‌సింగ్ పాల్గొన్నారు.

# రామగుండంలో ఢీ అంటే ఢీ అంటున్న ప్రచారం !

- ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్ది స్పీడ్ పెంచుతున్న నాయకులు
- అటు రేవంత్ రెడ్డి బహిరంగ సభ
- ఇటు కెసిఆర్... కెటిఆర్‌ల సభలు
- పోటా పోటీగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు
- సింగరేణి కార్మికుల ఓట్లే కీలకం కానున్న వైనం
- పోటీలో 23 మంది అభ్యర్థులు ఉన్నప్పటికీ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ కీలకం అయింది

గోదావరిఖని, ప్రభాతవార్త.





రాష్ట్ర శాసన సభ ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్ది పోటీలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నారు. ఎన్నికలు జరగడానికి కేవలం మరో నాలుగు రోజులు మాత్రమే ఉండటంతో నాయకులకు చెమటలు పడుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యాక అత్యంత ఆసక్తిగా జరిగిన నామినేషన్ల ప్రక్రియలో మిగిలింది 23 మంది అభ్యర్థులు అన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలతోపాటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మహిళా అభ్యర్థి కందుల సంధ్యారాణి, మరో స్వతంత్ర అభ్యర్థిగా రామగుండం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ కూడా పోటీలో ఉండటం గమనార్హం. అయితే ఈ ఎన్నిక లలో భాజాపా అభ్యర్థి స్వతంత్ర అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కూడా అంతకు ముందు పరిశీలకులు భావించినట్లు పెద్దగా ప్రభావం చూపించలేక పోతున్నాయని అనిపిస్తుందని పలువురు వ్యాఖ్యా నిస్తు న్నారు. అయితే ఎన్నికల తేదీ సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు అప్రమత్తం అవుతు న్నాయి. ఎన్నికల ప్రచారాన్ని బిఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో వినియోగించుకుంటుంది. ఈ ఎన్నికల షెడ్యూల్డ్ వెలువడిన తరువాత బిఆర్ఎస్ పార్టీ అగ్రనాయకుడు, రాష్ట్ర పురపాలక శాఖ, ఐటి శాఖల మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇప్పటికీ రెండు పర్యాయాలు గోదావరిఖని పర్యటించి రెండు బహిరంగ సభలు నిర్వహించారు. అలాగే రెండు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ అగ్రశ్రేణి నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సైతం గోదావరిఖని పట్టణానికి వచ్చిన సందర్భంగా ఒక గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అయితే ఆ బహిరంగ సభను విజయవంతం చేయడానికి రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ తీవ్ర ప్రయత్నం చేశారు. ఆ సభలో బిఆర్ఎస్ అభ్యర్థి ఊహించిన విధంగా ఇక్కడ సుందిల్ల బ్యారేజీ బ్యాక్ వాటర్ గోదావరిఖని ప్రాంతంలోని కాలనీలు నిండిపోయి జలమయం కావడం వలన ఈ ప్రాంతంలో గోదావరి నీరు గంగానగర్, సప్తగిరి కాలనీలను జలమయం నుంచి కాపాడటానికి ఒక కరకట్ట నిర్మాణం చేయడానికి సిఎం కెసిఆర్ ముందు ప్రతిపాదనలు పెట్టారు. అయితే సిఎం కెసిఆర్ ఆ ప్రతిపాదనలపై ఏ విధంగా స్పందించకపోవడం గమనార్హం. ఇలా కొన్ని విషయాలను విస్మరించినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని సిఎం కెసిఆర్ ప్రజలను కోరారు. అధికార బిఆర్ఎస్ పార్టీ ఇలా ఎప్పటికప్పుడు ప్రజలలో సభలు సమావేశాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత వేగవంతంగా పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ గడిచిన ఏడు పర్యాయాలుగా ఓటమి చెందుతుంది. ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలు సైతం కృతనిశ్చయంతో ఉన్నారు. అందుకే గత ఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి ఇక్కడి కార్యకర్తలు పూర్తి జోష్‌తో పని చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఇక్కడ గోదావరిఖని పట్టణానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పర్యటించారు. ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రజలు అత్యధికంగా తరలి వచ్చారు. ఆ రోజు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఒక నిర్ణయానికి ప్రజలలో అభిప్రాయం ఏర్పడింది. అయితే ఈ ప్రాంతంలో ఒక బిసి నాయకుడిని అభ్యర్థిగా ప్రకటించారు. రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కూడా ఇప్పటికీ రెండు సార్లు ఓటమి పాలయ్యారు. అందుకే ఆయనకు ప్రజలలో సానుకూల ప్రభావాలు కనిపిస్తున్నాయి. అధికార పార్టీ అభ్యర్థితో అన్ని విధాలుగా ప్రచారంలో పోటీ పడుతున్న మక్కాన్‌సింగ్ గెలుపు అవకాశాలు అధికంగా ఉన్నాయని ప్రజలలో వస్తున్నాయి.

# సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలంలో గర్రెపల్లి, అల్లిపూర్, మద్దికుంట తదితర గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేయరన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కెసిఆర్ అందిస్తున్న పథకాలు లేవని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, దళిత బంధు, బిసి బంధు, మైనారిటీ బంధు, కెసిఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ లాంటి ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవని అన్నారు. నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసిమరోసారి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రిసెంట్‌లో ఓటు హక్కుపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పరిసర ప్రాంతంలో గల ఇప్పలపల్లి, పెగడపల్లిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ర్యాలీతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ర్యాలీతో వెళ్ళి పలు నినాదాలతో ప్రతి ఒక్కరికి ఓటు విలువ, గొప్పదనం గురించి బస్టాండ్ చౌరస్తాలో మానవ హారం చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో క్రిసెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నసీర్ మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ ప్రజాస్వామ్య పరిరక్షణ, నవసమాజ నిర్మాణానికి ఓటు ఒక్కటే ఆయుధమని, దీనిని ప్రతి ఒక్కరి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొంతమంది దీని విలువ తెలియక ఓటు వేయడానికి ముందుకు రావడం లేదని ఇది భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఇచ్చిన హక్కుని ఇలాగే కొనసాగితే భవిష్యత్ ప్రమాదంలోకి వెళ్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి, పెగడపల్లి పాఠశాలలో గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు

చందుర్తి, ప్రభాతవార్త.



ఒగ్గు కథకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిన ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు అని చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఒగ్గు కథ కళాకారుడు మిద్దెల రాములు 13వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దె రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒగ్గు కథ అంటే మిద్దె రాములు అని, మిద్దె రాములు అంటేనే ఒగ్గు కథ అని, ఆయన గజ్జె కట్టి ఆడితే యావత్ తెలంగాణ ఉర్రూతలుగిందని, ఆ పల్లె పదాల పాట పాడి గొంటు గట్ల మీదుగా సాగి పంట పొలాలను సృషించేదని, తంగేడు పూలు తలలూపుతూ స్వాగతం పలికితే... పల్లెలు, తండాలు పరవశించిపోయేవని, ఒగ్గు కథకు మూలవాసంగా నిలిచిన మిద్దె రాములు నేటి తరం కళాకారులకు చరిత్రగా మిగిలారని అన్నారు. ఒగ్గు కథకు వన్నె తెచ్చి అంతర్జాతీయ ఖ్యాతిని అందించిన మిద్దె రాములు యావత్ ఒగ్గు కథ ప్రియులకు ఆదర్శ ప్రాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, చంద్రకళ, మమత, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు రాజూరి భూ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనివారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ధర్మాజీ లక్ష్మణ్, నర్సింగ్, విజయ్, రమేష్, నారాయణ, గణేష్, సదానందం, రజనీ కుమార్, కమలాకర్, నరేష్, పవన్, చంద్రం, సతీష్, కుమార్, సందీప్, జనార్ధన్, శ్రీనివాస్, బక్కయ్య, తిరుపతి, రమేష్, యుగేంధర్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ ఎన్‌వి.రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు పిటి.స్వామి, గోపు అయిలయ్య యాదవ్, నడిపల్లి మురళీధర్ రావు, చిప్ప రాజేశం తదితరులున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అరెకటిక సంఘం జాయింట్ సెక్రటరీ, రామగుండం నియోజక వర్గ అరెకటిక సంఘం అధ్యక్షులు గౌలికర్ రామ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# సిఎం కేసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**


**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలో జరిగిన సిఎం కెసిఆర్ సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన నియోజక వర్గ ప్రజలకు, సహకరించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది ఏళ్లుగా రాష్ట్రంలో మెరుగైన సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు సుమారు 50వేల మంది లబ్ధిదారులు సహా మొత్తం 80వేల మంది సభకు హాజరైనట్లు తెలిపారు. నూతన పరిశ్రమల స్థాపనతోపాటు స్థానికక సమస్యలను పరిష్కరించచి నియోజక వర్గం అభివృద్ధి పథంలో పయనించేలా సహకరిస్తానని సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దని అన్నారు. పదేళ్ల కాలంగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేలా ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో



డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ రమణారెడ్డి, కో ఆప్షన్ మెంబర్లు వంగ శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడ్డి, నాయకులు కౌశిక హరి, గోపు అయిలయ్య యాదవ్, నడిపల్లి మురళీధర్ రావు, నూతి తిరుపతి, మెతుకు దేవరాజు, జక్కుల తిరుపతి, చిప్ప రాజేశం, గాదం నందు, యాసర్ల తిమోతి, బెంద్రే నాగభూషణం, అల్లం ఐలయ్య, ములకల గోవర్ధన శాస్త్రి తదితరులున్నారు.

# 30న కారు గ్యారేజికు పోవాలి.. పువ్వు వాడిపోవాలి

**- 5కోట్ల తెలంగాణ ప్రజలకు హస్తం అండగా నిలవాలి.. కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** మోసపు వాగ్దానాలతో.. కల్లబొల్లి మ్యానిఫెస్టోలతో 10 సంవత్సరాలు కాలయాపన చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఈ నెల 30వ తేదిన ప్రజలు తమ వజ్రాయుదం అయిన ఓటుతో కారును గ్యారేజికి పంపాలి.. మతతత్వ పార్టీ ప్రజల జీవితాలతో ఆడుతూ అన్నదమ్ములాంటి వారిని విడదీస్తున్న కాషాయపార్టీ బిజెపి కమలం పువ్వు వాడిపోవాలి.. 5కోట్ల తెలంగాణ ప్రజలకు హస్తం గుర్తు అండగా నిలవాలి.. అప్పుడు మనందరం బాగుపడతాం అంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు జమ్మికుంటలో జరిగిన కాంగ్రెస్ ప్రచార సభలో వాడిగా.. వేడిగా మాట్లాడారు. పట్టణంలోని మోత్కులగూడెం, అంబేద్కర్ కూడలి, పాత మార్కెట్ రోడ్, సువర్ణ ఫంక్షన్ హాల్ కూడలి, కృష్ణకాలనీ, కమలాపూర్ మండలంలోని రాములపల్లి, గుడూర్, కమలాపూర్ ప్రాంతాలలో ప్రణవ్‌బాబు సుడిగాలిలా పర్యటించారు. జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రణవ్‌బాబు అశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు మాయమాటలతో మరోమారు ప్రజలను మోసచేసేందుకు కూడగట్టుకుని వస్తున్నారని, వారి మాటలు విని మోసపోతే.. మరో 5సంవత్సరాలపాటు అరిగోస పడుతామని, అభివృద్ధికి దూరమవుతామని ప్రణవ్‌బాబు ప్రజలకు వివరించారు. మీ అందరిలో నేను వయస్సులో మాత్రమే చిన్నవాడిని, ప్రజల కష్టసుఖాలు తెలిసిన వాడిని, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, మీ కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని ప్రణవ్‌బాబు ప్రజలకు హామీ ఇచ్చారు. 10 సంవత్సరాల పాటు బిఆర్ఎస్ రాష్ట్రాన్ని పాలించి, ప్రజలకు చేసింది ఏమిటని.. ప్రణవ్‌బాబు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. ప్రతి నిరుపేద కుటుంబానికి 200 యూనిట్స్ ఉచిత కరెంట్, మహిళలందరికి ఆర్టీసీ బస్సులలో ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలండర్‌ను అందజేసి, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని ప్రణవ్‌బాబు ప్రజలకు భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ తల్లికి తెలంగాణ ప్రజలు ఆ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి, ఆ తల్లికి బహుమతిగా ఇవ్వాలని ప్రణవ్‌బాబు ఓటర్లకు పేరుపేరున చేతులెత్తి హస్తం గుర్తుకు ఓటు వేయాలని శిరస్సు వంచి నమస్కరించారు.

**మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్..:** కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అటు కేంద్రంలో గానీ, ఇటు రాష్ట్రాలలో గానీ, ఎన్నికల సమయంలో ప్రజలకు మాట ఇస్తే.. మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రణవ్‌బాబు ప్రజలకు గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా మహిళలకు ప్రతినెలకు 2500 రూపాయలు అందిస్తామని, వృద్దులకు, ఒంటరి మహిళలకు 4000రూపాయల పెన్షన్, రైతులకు, కౌలు రైతులకు రైతుబంధు, రైతు భీమాతో పాటు 5లక్షల రూపాయల ఖర్చుతో ఇందిరిమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రణవ్‌బాబు హామీ ఇచ్చారు. మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశలింగం, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పొనగంటి శారద, మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అడ్వకేట్ మొలుగూరి సదయ్యలతో పాటు వెంకన్న, శ్రీనివాస్, సలీం, సంతోష్‌రెడ్డిలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం



**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** బారాసా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని,అభివృద్ధి విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి,ధర్మపురి నియోజకవర్గ బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు పోచమల్లుతో పాటు బిజెపి పార్టీకి చెందిన పలువురు నాయకులు ధర్మపురిలోని బారాసా పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో శుక్రవారం బారాసా పార్టీలో చేరారు.అలాగే ధర్మపురి మండల కేంద్రానికి ఒడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో మంత్రి సమక్షంలో బారాసా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతంపలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఒక విజన్ ఉన్న నాయకుడిని,తిరిగి బారాసా ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు.ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మానవీయకోణంతో ఆలోచించి ప్రవేశపెట్టారని,ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పూర్తిగా విస్మరించబడిందని,కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు వింటే తిరిగి తెలంగాణ రాష్ట్రం వెనుకబడి పోతదని పేర్కొన్నారు.ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రజలు ఆశీర్వదించి మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బారాసా పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నలభై ఏళ్లలో చేయని అభివృద్ధి తొమ్మిది ఏండ్లలో చేశా

**- పనులు పథకాలు ముందుకు సాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలి - బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర ్గంలో నలభైఏండ్లలో చేయని అభివృద్ధిని తాను 9ఏండ్లలో చేసి చూపించాలనని ప్రజలకు అబివృద్ధి పనులు, పథకాలు రావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శనివారం మంథని మండలంలోని ఖానాపూర్, మహాముత్తారం మండలంలోని మహాముత్తారం, మహాబూబ్‌పల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టిన తాను రాజకీయంగా పైకి వస్తే ప్రజలనుండి నన్ను దూరం చేయటానికి చూస్తున్నారని ఆయన అన్నారు. తనపైన వచ్ ్చన ఆరోపణలు ఒక్కటికూడ నిరూపణ కాలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినను ప్రజలకు అందుబాటులోఉండి సేవలు అందించానన్నారు. గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని తాను పదవులు ఇస్తే దానిద్వార కోట్లు సంపాదించుకుని ఎని ్నకల సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఎంపిపి పదవికాపాడుకోవటానికి తాను ఎంపిటిసిలతో మాట్లాడి ఒప్పిస్తే నేడు తనపైన మాట్లాడుతున్నారన్నారను. సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఒక సారి కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి 5సంవత్సరాలు అభివృద్ధికి దూరమైనామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నా గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్ధిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న



నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు మీముందు ఉన్నాయని వాటిని చూసి ఓట్లు వేయాలన్నారు. నియోజకవర్గంలో బిసిలను ఎస్సీలను కా ం గ్రెస్ నాయకులు రాజకీయంగా ఎదగనీయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అడ్డుఉన్న వారిపైన కుట్రలకు తెరలేపుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్ ్టను అధికారంలోకి రాగానే అమలు చేస్తూ తాను స్వంతగా కొని ్న సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాటారం మండల కేంద్రంగా ఏడాదికోకసారి పేదింటి ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు చేయించటంతో పాటు హైదరాబాద్‌లో ఉన్నత చదువులు చదువుకునే వారికి ఉచిత హస్టల్ వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పాలన వస్తే అభివృద్ధి వెనక్కిపోతుందని ప్రజలు మళ్లీ కరెంటు కష్టాలను చూడాల్సి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన వెయ్యి కోట్ల నిధులతో మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెలుతామన్నారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. కెసిఆర్ ముఖ్యమ ంత్రి మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తారని ఆయన అన్నారు. మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నా ఊపిరి ఉన్నంత వరకు మంథని నియోజకవర్గం ప్రజల సేవచేస్తా

**- రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**- మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం ప్రజలందరు తన కుటుంబ సభ్యులు లాంటి వారని వారి సేవలో తన ఊపిరి ఉన్నంత వరకు పనిచేస్తానని మంథని ప్రజల సేవలోనే నిరంతరం తన కుటుంబం ఉంటుందని వారి సేవలోనే తమ కుటుంబ పెద్ద తన తండ్రి మాజీ స్పీకర్ శ్రీపాదరావు ప్రాణాలు విడిచారని టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథనిలోని ఆయన నివాసంలో ‘ ప్రభాతవార్త’ తో ప్రత్యేకంగా మాటా ్లడారు. మంథని నియోజకవర్గం ప్రజల సేవలో తమ కుటుంబం 35 సంవత్సరాల నుండి ఉందని ఈ ప్రాంత ప్రజలకు తమ కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. తన తండ్రి మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం ఈ ప్రాంత ప్రజల సమస్యల కోసం నిత్యం ఆలోచించే వ్యక్తిఅని అతనిని దగ్గరగా చూసిన వ్యక్తిగా తనకుకూడ అవే లక్షణాలు వచ్చాయన్నారు. రింగ్‌రోడ్డు ప్రతిపాదన చేయటంతో పాటు పనులు ప్రారంభించింది కూడ శ్రీపాదరావు అన్నారు. చదువుకున్న వ్యక్తిగా తాను ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని ముఖ్యంగా ఆడపిల్లలు చదువులో ముందుండాలని ప్రతి మండలానికి జూనియర్ కళాశాల, మంథనిలో జెఎన్‌టియు కళాశాల, ఐటిఐ, హార్టికల్చర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయంటం జరిగిందన్నారను. తన తండ్రి హాయంలో ఉమ్మడి జిల్లాలో మంథనిలో సంగీతపాఠశాలను ఏర్పాటు చేశాడన్నారు. విద్యతో పాటు ప్రజల ఆరోగ్యం బాగుండాలనే సంకల్పంతో మంథని, మహాదేవపూర్, కాటారంలో అన్ని హంగులతో ప్రభుత్వ వైద్యశాలలు ఏర్పాటు చేశామని మహదేవపూర్‌లో డయాలసిస్ కేంద్రం అదేవిధంగా మంథనిలో బ్లడ్‌బ్యాంక్ కేంద్రంతో పాటు మండలాల్లో వివిధ గ్రామాల్లో పిహెచ్‌సిలు ఏర్పాటు చేసి అందుబాటులో వైద్య సిబ్బంది ని నియమించటం జరిగింద న్నారు. అదేవిధంగా రైతాంగం కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టునుండి గుండారం రిజర్వాయర్‌కు ముత్తా ్తరం మండల రైతాంగం కోసం 2టిఎంసి నీటిని తరలించటం జరిగిందని, వీటితో పాటు బొగ్గులవాగు ప్రాజెక్టు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ప్రారంభించి రైతుల సమస్యలను పరిష్కరించటానికి చూస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో మంథని నియోజకవర్గమును అన్నివిధాలుగా అభివృద్ధి చేయటం జరిగిందని తాను ప్రభుత్వం నుండి తీసుకవచ్చే నిధుల విషయంపైన ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కోర్టుకు వెళ్లిన విషయాన్ని అయన గుర్తు చేశారు. మంథని నియోజకవర్గంలో గత 10 సంవత్సరాలు అరాచక పాలన సాగిందన్నారు. పది సంవత్సరాల్లో జరిగిన హింసాత్మక సంఘటనలు ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని 70నుండి 80 స్తానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంం ఖాయమన్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలోని ప్రజల ఆశీస్సులతో అదికమోజార్టీ సాధించి ఘన విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# చరిత్ర, సంస్కృతులను అధ్యయనం చేయాలి

- ప్రపంచ వారసత్వ వారోత్సవాల ముగింపు




**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** తెలంగాణ చరిత్ర, వారసత్వ కట్టడాలు, పురావస్తు సంస్కృతులను పరిరక్షిస్తు భవిష్యత్ తరాలకు అందించాలని, చరిత్ర పరిణామ గతులను తెలియజేయడానికి తెలంగాణ వారసత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ వారోత్సవాన్ని ఈనెల 19 నుండి 25వ తేదీ వరకు పలు కార్యక్రామలు నిర్వహించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ వారసత్వ సహాయ సంచాలకులు నాయిని సాగర్ అన్నారు. శనివారం మధ్యాహ్నం మ్యూజియం ఆవరణలో వారసత్వ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సాగర్ అధ్యక్షతన జరిగింది. విజ్ఞాన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ముందుగా మ్యూజియాన్ని సందర్శించి, సభలో పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాచీన చరిత్ర, కోటలతో సహా, మ్యూజియంలోని నాణాలు, జైన, బౌద్ధ విగ్రహాలు, శిలా శాసనాలను విద్యార్థులు సందర్శించి, తమకు కల్గిన అనుమానాలను సబలో ప్రశ్నించి నివృత్తి చేసుకొన్నారు. ఈ సభ కారన్యక్రమానికి ముఖ్య అతిధులుగా కరీంనగర్ శ్రీ రాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల చరిత్ర విభాగాధిపతి కే.సుధాకర్, ప్రముఖ చరిత్రకారులు సంకేపల్లి నాగేంద్ర శర్మ, యువప్రాక్ చరిత్రకారులు సముద్రాల సునీల్, వరంగల్ సీనియర్ చరిత్ర కారులు డాక్టర్ కుమార స్వామి, చరిత్ర ఉపన్యాసకులు ఎ.రాంకిషన్, జీ.రాజేందర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత, న్యాయవాది ఏ.కిరణ్ కుమార్‌లు హాజరై ప్రసంగించారు. వారోత్సవాలలో వివిధ పాఠశాలల, డిగ్రీ కాలేజీల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు జ్ఞాపికలను ముఖ్య అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టెక్నికల్ అసిస్టెంట్ రవితేజ, కార్యలయ సహాయకులు ఎండి.గౌస్, విజ్ఞాన్ పాఠశాల ఉపాధ్యాయుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిలను నమ్మితే.. ఆగమైపోతాం.. అరిగోసపడతాం

- మూడోసారి ముఖ్యమంత్రి కేసిఆరే... ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి

బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కొద్ది రోజుల్లో జరుగనున్న రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ అధికార పగ్గాలు చేపట్టబోతున్నాడని, సమగ్ర తెలంగాణ అభివృద్దే.. ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్న కాంగ్రెస్, బిజెపిలను నమ్మితే ఆగమైపోతామని.. అరిగోసపడుతామని, హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ పాడి కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, గంగ్రపల్లి, వెంకటేశ్వర్లపల్లి, కోరపల్లి గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. అభ్యర్థి కౌశిక్‌రెడ్డికి అడుగడుగున మంగళహారాతులు పడుతూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా నియోజకవర్గంలో మీ బిడ్డగా మీ నీడలోనే జీవిస్తున్నానని, నా జీవితం హుజురాబాద్ ప్రజల సేవకే అంకితమని కౌశిక్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ నియోజకవర్గంలో నివాసముండని వ్యక్తికి ఏడుసార్లు అవకాశం ఇచ్చారని, మీ బిడ్డగా ఒక్కసారి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి కేసిఆర్ కాళ్లు పట్టుకొనైన వెయ్యి కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో అభివృద్ధికి శ్రీకారం చుడుతామన్నారు. అటు రాష్ట్రంలోను, ఇటు హుజురాబాద్ నియోజకవర్గంలోను బిఆర్ఎస్ పార్టీని ఏ శక్తి అడ్డుకోలేదని, మరోసారి పక్కాగా మూడోసారి ముఖ్యమంత్రి కేసిఆర్ అవుతారని కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. 2021 ఉప ఎన్నికల్లో మొసలి కన్నీరు కార్చిన అభ్యర్థి, సానుభూతి మాటలతో గెలుపొంది. మూడు సంవత్సరాలు కావస్తున్న నియోజకవర్గంలో ఎక్కడ మూడు తట్టాల మట్టి పోయలేదని, నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేదని, కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. 23 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూసిన బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను చూసుకున్న నియోజకవర్గ ప్రజలకు ఈసమంతైన సమాచారం ఇవ్వకుండా తన హైద్రాబాద్‌లోని శామీర్‌పేట నివాసం గజ్వేల్‌లో ఉండడంతో హుజురాబాద్ నుండి చెప్పపెట్టకుండా బిత్తర్ కట్టాడని, మీ గుండెల మీద తన్ని.. పరాయి నియోజకవర్గానికి పోయిన ఈటల రాజేందర్ మీకు నమ్మక ద్రోహం చేసాడని ప్రజలు గుర్తించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం 24గంటల ఉచిత విద్యుత్, ప్రజా సంక్షేమ పథకాలు, అన్ని వర్గాల ప్రజలని కంటికి రెప్పల కాపాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే అధికారం దాహంతో ఉన్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు చీకటి ఒప్పందాలు కూదుర్చుకుని, బిఆర్ఎస్ పార్టీని అడ్డుకోవడానికి కాలు దువ్వుతున్నారని, వారి కుట్రలను ప్రజలు గుర్తించాలని కౌశిక్‌రెడ్డి గుర్తుచేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లి అధికారంలోకి వస్తేనే రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, పెన్షన్లు, యధావిధిగా కొనసాగుతాయని, కాంగ్రెస్, బిజెపిలకు ఓటు వేస్తే మన పథకాలు ఆగమైపోతాయని, వాటి మీద జీవిస్తున్న పేద ప్రజలు రోడ్డున పడుతారని కౌశిక్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేసారు. ఈ నెల 30న జరుగనున్న ఎన్నికలో తల్లులు, తండ్రులు పెద్ద మనస్సుతో ఆశీర్వదించి పెద్ద మనస్సుతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చేతులెత్తి నమస్కరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని, డిసిసిబి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సర్పంచులు బల్గూరి పద్మ సమ్మారావు, బోయిని రాజ్‌కుమార్, గిరవేణి రమా, ఎంపిటిసి తోట రమా లక్ష్మణ్‌లతో పాటు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.



# మాయ మాటలతో మోసం చేసిన కేసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- ఆర్టీసీ కార్మికులను కలిసి ఓటు అభ్యర్థించిన కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికులకు మాయ మాటలు చెప్పి మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం ఉదయం గోదావరిఖని ఆర్టీసీ కార్మికులను కలిసి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత సమస్యలపై కొట్లాడుతున్న తనను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, మాయ మాటలతో కార్మికులను మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్స్ ఫ్లాష్ మాబ్




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ప్రగతికి సూచికని, అందుకు గాను 18 సంవత్సరాలు నిండిన వారు విలువైన హక్కుగా భావించి విలువైన ఓటును వేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద ఓటర్లతో చైతన్యం పెంపొందించడానికై, ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయడానికై చేపట్టినటువంటి ఓటర్ల ఫ్లాష్ మాబ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 250 మంది విద్యార్థుల సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి, పలు నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పలు ఓటరు చైతన్య నినాదాలు ఆలోచింపచేశాయి. ఓటు హక్కును వినియోగిద్దాం అభివృద్ధిని సాధిద్దాం, ఓటు విలువైన హక్కు, ఓటు వేద్దాం ప్రగతిని సాధిద్దాం నినాదాలు చేశారు. ఓటరుగా భాధ్యతయుతమైన పౌరునిగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి అనుమతులు జారీ చేసిన జిల్లా యంత్రాగానికి ధన్యవాదాలు, ఎటువంటి ఆటంకం కలుగకుండా కార్యక్రమాన్ని కొనసాగేటట్టుగా చేసిన పోలీస్ సిబ్బంది వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెనే హాస్పిటల్‌లో ఈహెచ్‌ఎస్ వైద్య సేవలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రెనే హాస్పిటల్‌కు ఎంప్లాయిస్ హెల్త్ స్కిమ్ ఈహెచ్ఎస్ అనుమతి లభించిందని డాక్టర్ బంగారి స్వామి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి టిఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి, సంఘ బాధ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద్భంగా డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. తెలంగాణలోనే అత్యాధునిక వైద్య సదుపాయాలు కలిగి లక్షలాది మంది ప్రజలకు ఉత్తమ నాణ్యమైన వైద్య సేవలు అందిసున్తన్న రేనె హాస్పిటల్‌కు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఈహెచ్ఎస్ ద్వారా చికిత్స చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. సేవాభావంతో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్లకు సహకరించి వారి కుటుంబ సభ్యులకు రక్షగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీయు రాష్ట్ర బాధ్యులు బండ నరసింహారెడ్డి, పాలోజి రవీందర్, కాలువ లక్ష్మణ్, ఆర్.సీతారాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కే.సత్యనారాయణ, అన్నాడి లక్ష్మారెడ్డి, మక్సుద్ అహ్మద్, పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలమ దాసరి రవి, కరీంనగర్ జిల్లా ఆర్థిక కార్యదర్శి కటకం అశోక్ కుమార్, దేశ రఘుకుమార్, సురేందర్ రెడ్డి, మురళి నారాయణ రెడ్డి, వేణు కాంతయ్య, వెంకటరమణ, విద్యాసాగర్, శ్రీనివాస్, నరేష్, కృష్ణారెడ్డి, గోపాల్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి మాజీ సమన్వయ కర్త.. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

**కాంగ్రెస్‌లో చేరిక..**

**దొంత రమేష్ వెంట.. 200మంది యువత కాంగ్రెస్ తీర్థం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పాత తాలూకా పరిధిలో విద్యార్థి దశ నుండి బలమైన దళిత సామాజికవర్గం నేతగా గుర్తింపు ఉన్న తెలంగాణ నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి సమన్వయ కర్తగా ప్రభుత్వం నుండి నియమించబడ్డ హుజురాబాద్ మున్సి పాలిటీ పరిధిలోని బొర్న పల్లికి చెందిన దొంత రమేష్‌ను శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు ఆయన ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రమేష్ అతని అనుచరులతో కలిసి అదే రాత్రి కాంగ్రెస్ పార్టీ మంథని శాసన సభ్యుడు, కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని తన సొంత గూటికి చేరుకున్నాడు. ఆగష్టు 27వ తేదిన దళిత సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత బిఆర్ఎస్ పార్టీని వీడనున్నాడని "వార్త దినపత్రిక" ఆనాడే చెప్పింది విధితమే. ఇంతకాలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ మాజీ టిటిడి సమన్వయ కర్తను బుజ్జగించినప్పటికి ఫలితం లేకపోయింది. స్వయంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు రమేష్ ఇంటికి వెళ్లి సంప్రదింపులు జరిపాక వారి మధ్య కుదిరిన రాజకీయ ఒప్పందంతో సరే అని చెప్పిన దొంత రమేష్, తన రాజకీయ గురువైన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వద్దకు వెళ్లి ఆయన సమక్షంలో ఆ రాత్రికి రాత్రి రమేష్‌తో పాటు 200మంది యువనాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చాలా కాలం తర్వాత తన రాజకీయ గురువు శ్రీధర్‌బాబు సారధ్యంలో తన సొంత ఇంటికి వచ్చిన సంతోషం ఉందన్నారు. ఇప్పుడు తనకు ఉన్న ఏకైక లక్ష్యం తన వంతుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబును హుజురాబాద్ నియోజకవర్గంలో గెలిపించి తీరడమే తన ఏకైక లక్ష్యమన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడబోతున్నదని, హుజురాబాద్‌లో ప్రణవ్‌బాబు గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని రమేష్ ఆశాభావం వ్యక్తం చేసారు. తన తోటి మిత్రులంతా శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు శ్రీకారం చుట్టామని రమేష్ తెలిపారు. రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరడం.. దళిత సామాజిక వర్గం కాంగ్రెస్‌కు మరింత బలాన్ని చేకూర్చిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్‌బాబు హర్షం వ్యక్తం చేసారు.




## బిఆర్ఎస్ మద్ధతుగా ఇంటింటికి ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. మడిపల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు బండి కుమార్, కౌశిక్ రెడ్డి సైనిక దళం వ్యవస్థాపకులు బండి నాగరాజు, గుర్రాల శ్రీనివాస్, బండి సదానందం, వడ్లూరి అనిల్, ఎండి. ఫయాజ్, పంజాల ప్రవీణ్, ఎండి. రంజాన్, ఒగ్గు రామచంద్రం, సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ముందు వైన్‌షాపుకు అనుమతి ఇవ్వద్దు

**-విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం**

గంగాధర,ప్రభాతవార్త..




గత ఇరువై సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న సురభి పాఠశాల ముందు వైన్‌షాపు అనుమతి ఇవ్వద్దంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు పాఠశాల యాజమాన్యం చిప్ప వీరేశం తెలిపారు. గంగాధర మండలం మధురానగర్ పరిధీలోని సురభీ కాన్వేంటు పాఠశాలకు ఎంట్రెన్సు ముందే వైన్‌షాపుకు అనుమతి ఇవ్వడం విద్యార్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.పాఠశాలకు సమీపంలో వైన్‌షాపు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈ నెల 17న కలెక్టర్,అబ్‌కారి అదికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగుతులు ఉంటాయని పైగా బాలకలు ఉంటారని మద్యం దుకాణం ఉండడం మూలానా ఇబ్బందిగా మారనుందని అన్నారు. మద్యం దుకాణం స్థల మార్పిడే చేసి పాఠశాలకు దూరంగా ఉంచాలని తల్లితండ్రులనుండి వినతులు పాఠశాలకు అందినట్లు తెలిపారు. పవిత్రకు మారుపేరుగా ఉండే విద్యాసంస్థ ప్రవేశ ద్వారం ముందు మద్యం దుకాణం ఏర్పాటు చేయడం సరియైంది కాదంటూ పలువురు విద్యావంతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు సమస్యను గుర్తించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయబోయే మద్యం దుకాణం స్థలం మార్పిడి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.


## కాంగ్రెస్ గూటికి చింతకానీ ఎంపిటీసీ

కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని చింతకానీ ఎంపిటీసీ, బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడముల విజయ రెడ్డి శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాజయ్య, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కుంభం రమేష్ రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, హాజీజ్, చీమల వెంకటస్వామి, కొసరి భాస్కర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఇంట్లో మంటలు చెలరేగి ఎలగందుల సలవ్వ మొండయ్యల ఇల్లు దగ్ధమైంది.దగ్ధమైన ఇంటిలో మతస్థిమితం లేని తల్లీ కొడుకులు నివాసం ఉంటారు.ఇల్లు కాలిపోవడంతో ఉండడానికి నివాసంలేక దిక్కుతోచని స్థితిలో చూస్తున్న తల్లి కొడుకులు లక్ష రూపాయల ఆస్థి నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.సంఘటన స్థలానికి చేరుకున్న సర్పంచ్ వడ్లూరి శంకర్ ఫైర్ సిబ్బందికి ఫోన్ చేసి మంటలు ఆర్పించారు.వారికి న్యాయం చేసే విదంగా అదికారులతో మాట్లాడుతానని సర్పంచ్ అన్నారు.

## ఆశీర్వదించండి..అభివృద్ది చేస్తా..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండలంలోని మొగిలిపాలెం,పర్లపల్లి,రేణికుంటా గ్రామాల్లో బిజేపి మానకొండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరేపల్లి మోహన్ విస్తృతంగా పర్యటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ళలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవి నీతినిప్రజలకు వివరిస్తూ వివరిస్తూ రానున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వాదించాలని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఆయనకు మహిళలు,యువకులు పూల వర్షంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు జగదీశ్వరా చారి, ఉపాధ్యక్షులు ఊబ్బ తిరుపతి,ఆవుల వేణు యాదవ్,బూట్ల శ్రీను,మక్తపల్లి శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వార్డులో కౌశిక్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేసిన కౌన్సిలర్లు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో 6, 7, 8, 9, 10, 19, 20, 21వ వార్డులలో వార్డు కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్, పొనగంటి విజయ లక్ష్మి మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, దేశిని రాధ సదానందం గౌడ్ ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ సిఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పాడి కౌశిక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని ఓటర్లను కోరారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి హౌసింగ్ బోర్డు కాలనీకి వరద కాలువకు శాశ్వత పరిష్కారం చేస్తారని ప్రమాణం చేసిన కౌశిక్ రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మార్గ స్వరాజ్ గౌడ్, పాత రాజేష్, ఇమ్రాన్, సిరాజ్, మోహన్, ఖలీల్, పవన్, వంశీలతో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

మహముత్తారం, నవంబర్ 25, ప్రభాతవార్త

మహముత్తారం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తైనేని మధూకర్, బొడ్డు రాజు, గున్నాల మధూకర్‌లు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. వారివెంట పోలంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రాంనేని వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే అణిచివేతలు... పిడి యాక్టలతో ఉక్కు పాదం మోపుతున్నారు

**- ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను సమస్యలపై ప్రశ్నించాలి**

**- పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను సమస్యలపై ప్రశ్నించి నిలదీయాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ కరపత్రంను శనివారం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పౌర హక్కుల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి మాట్లాడుతూ జూన్ 2, 2014లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం కెసిఆర్ ఉద్యమం సందర్భంగా యావత్ తెలంగాణ సమాజ ఆకాంక్షలను గత పదేండ్లలో వదిలి పెట్టి నియంతృత్వ, నిర్బంధ విధానాలతో పాలన సాగిస్తూ వచ్చిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్ద పాలనలో 1975 నాటి ఎమర్జెన్సీని మించిన అప్రకటిత ఎమర్జెన్సీ అమలు జూస్తూ, ప్రజాస్వామిక విలువలను కాలరాస్తూ, ప్రజలకు అండగా ఉన్న ప్రశ్నించే గొంతుకలైన మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, రచయితలు, ప్రజాస్వామ్య వాదులపై అక్రమ ఉపా కేసును ప్రయోగిస్తూ జైల్లో నిర్బంధిస్తున్నారని అన్నారు. వీటన్నింటిని సమీక్షించుకొని కెసిఆర్ ప్రభుత్వంపై ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు తీర్పు చెప్పాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, ఉపాధ్యక్షుడు నార వినోద్, సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి రవి, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ పాల్గొన్నారు.

## బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- బిజెపి పార్టీ అభ్యర్థి వికాస్ రావు**

చందుర్తి, ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి పార్టీ వేములవాడనియోజక వర్గ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. చందుర్తి మండలంలోని అనంతపల్లి, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, రామన్నపేట తదితర గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు పెద్ద ఎత్తున వికాస్ రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజక వర్గంలోని అన్ని పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎవరో వచ్చి ఏదో చెప్పి మభ్య పెడితే ప్రజలు నమ్మవద్దని, మీ పిల్లల భవిష్యత్ కోసం బిజెపి బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, పొంచెట్టి రాకేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వికాస్ రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.

## ఆది శ్రీనివాస్ గెలుపు కోసం ఆలయంలో పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎన్నికల్లో విజయం సాధించాలని చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం దామోదర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్య, నాయకులు నీరటి ప్రసాద్, వట్టి మల్ల రవి, వట్టిమల్ల మోహన్, సుతారి నారాయణ, పుల్కం ముత్తయ్య, మడిపల్లి సత్తయ్య, మడిపల్లి దేవయ్య, ఇటిక్యాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం రవీందర్ రెడ్డి వర్ధంతి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల ప్రథమ ఎంపిపి గడ్డం రవీందర్ రెడ్డి 2వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శనివారం ఎంపిటిసి గడ్డం రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ న్యాత విజయ్ జార్జ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డం రవీందర్ రెడ్డి సమాజంలో సాంఘిక అసమానతలు లేకుండా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ధన బలం లేకున్నా జన బలంతో సమాజంలో ముందుకు సాగారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే రవీందర్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు కొండ లక్ష్మణ్ గౌడ్, లింగంపల్లి బాబు, గౌతం రాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మల్యాల గంగ నర్సయ్య, గడ్డం రవీందర్ రెడ్డి, కుమ్మరి దయాకర్, గోగుల బాబు, ముస్కు పద్మ మల్లారెడ్డి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఇసాక్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ ఇన్‌ఛార్జి దేవనపల్లి చక్రపాణి, డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, రాకేష్, సంపత్, మారం కుమార్, రమేష్, మారుపాక ఓదెలు, సురేందర్, అవినాష్, సరోత్తమ రెడ్డి, పూర్ణ చందర్, కుమార్, సల్ల ఒదిన్, ఇమ్రాన్, రాజలింగు, శంకర్, ఫయాజ్, సునీత, భారతి, అనితా, రజియా బేగం తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు మోహన్, చందర్‌తోపాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాజ్‌ఠాకూర్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. బిఆర్ఎస్ పాలన దోపిడీ పాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కెవిపిఎస్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లిలో కోటి సంతకాల సేకరణతో ఛలో ఢిల్లీ డిసెంబర్ 4వ తేదీన ఉంటుందని తెలిపారు. భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలోకి రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకో గల మని అన్నారు. అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం కెవిపిఎస్, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రేపు ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ సంతకాల సేకరణలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోదుంపల్లి శ్రవణ్, అరికిల్ల రాజ్యలక్ష్మి, కమల, నవీన్, నరహరి తదితరులున్నారు.

## బిజెపిలో చేరిన మల్యాల యువకులు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన యువకులు శనివారం బిజెపి పార్టీ వేములవాడ నియోజక వర్గ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. మందకృష్ణ పిలుపు మేరకు బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇవ్వగా, నరేంద్ర మోడీ ఎబిసిడి వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని, అందుకే బిజెపి పార్టీకి మద్ధతుగా నగురం తిరుపతి, కట్కూరి రవి, నగురం తిరుపతి, మల్లారపు నాంపల్లి, లక్కో ప్రశాంత్, నేదూరి శ్రీనివాస్, మెరుగు అరవింద్, లక్కో బాబు, లక్కు సాయి, నేదురి మహేష్ తదితరులు పార్టీలో చేరారు. వీరికి వికాస్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# బైండోవర్ ఉల్లంఘన కేసులో వ్యక్తికి 50వేల జరిమాన విధింపు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం నేర చరిత్ర కలిగిన వ్యక్తులను ముందస్తుగా సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేస్తారనే విషయం తెలిసిందే. అయితే చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కాశవేని సమ్మయ్య అనే వ్యక్తిని కూడా ముందస్తుగా బైండోవర్ చేసి మరల ఆరు నెలల వరకు ఎటువంటి నేరం చేయరాదని, ఒకవేళ నేరం చేస్తే లక్ష రూపాయల జరిమానతో బాటు ఆరు నెలల జైలు శిక్ష కూడా పడుతుందని ఉత్తర్వులు ఇవ్వనైనదని ఎస్సై తెలిపారు. అయినా కూడా బైండోవర్ ఉల్లంఘించిన కాశవేని సమ్మయ్య మరల నేరము చేయగా అతనిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తహశీల్దార్ ఇప్ప నరెందర్ ముందు బైండోవర్ చేసి నేరచరిత్రను తెలుపగా సమ్మయ్యకు బైండోవర్ ఉల్లంఘన కింద 50వేల రూపాయల జరిమానతో బాటు ఆరు నెలల వరకు అతనిపై నిఘా కొనసాగుతుందని తహశీల్దార్ తెలిపినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఇట్టి సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రూరల్, కరీంనగర్ గారి ఆదేశాల మేరకు బైండోవర్ అయిన వ్యక్తులు ఆరు నెలల లోపు ఏదైనా క్రిమినల్ చర్యల్లో పాల్గొన్నా లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఏదైనా చర్య చేసినా వారిపై చట్టపర ఆరు నెలల జైలు శిక్షతో బాటు లక్ష రూపాయల జరిమాన కూడా విధించబడుతుదని ఎస్సై అన్నారు. కావున చిగురుమామిడి మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా సహకరించగలరని పోలీస్ శాఖ కోరుతుందన్నారు.

# పిల్లల కోసం ప్రారంభం...కమీషనర్ కరుణతో ఆరంభం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



ప్రాథమిక విద్యా రంగంలో విదా య ప్రమాణాలను పెంచటానికి తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమీషనర్ వాకటి కరుణ పిల్లల కోసం తొలిమెట్టు సాముహిక ఉద్యమ కార్యక్రమంను ప్రారంభించారాని మెట్‌ఫల్లి డిగ్రీ కళాశాల జాతీయసేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్య క్రమం అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కె.వెంకయ య్ గుర్తు చేశారు. పట్టణంలోని రామా లయం సమీపంలో గల ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున పిల్లల కోసం తొలిమెట్టు సాముహిక ఉద్య మం కార్యక్రమం ప్రారం భమయ్యింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆధికారి, అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు కె.వెం కయ్య మాట్లాడుతూ కరోనా కారణంగా ప్రాథహిక విద్యా ప్రమాణాలు బాగా తగ్గిపోయాయని గుర్తు చేయగా తిరిగి ఆ విద్యా ప్రమాణాలను పెంచటానికి కళాశాల విద్యా కమీషనర్ వాకాటి కరుణ కంకణం కట్టుకున్నారాన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని గల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులకు పిఒ శిక్షణ ఇచ్చారాని దాంతో ఆపిఒలు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వటంతో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగు కానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వాలంటీర్లు విధిగా పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు మంచి నైపుణ్యాలను అందించాలని వాలంటీర్లకు హితవు పలికారు. ప్రాథమిక విద్య ప్రమాణాలను పెంచుతున్నందుకు పిల్లల కోసం కార్యక్రమంను ప్రవేశపెట్టిన కళశాల విద్యా కమీషనర్ వాకాటి కరుణతో పాటు పిల్లలకోసం జట్టు సభ్యులను ప్రత్యేకంగా కె.వెంకయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాఫకులు అంజయ్య, పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్, సిబ్బంది రమేష్, స్వప్న, నారాయణ, వాలంటీర్లు రీచా, అఖిల, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవుల్లో ఎన్నెన్నో అందాలు..!

**-అభయారణ్యం చూడముచ్చటగా ఉంది**
**-వన్యప్రాణుల కేరింతలు ఎంతో అద్భుతం**
**-అడవుల్లో నాలుగు గంటలు విహరిస్తూ పదేండ్ల ఆయుష్షు పెరిగిద్దని సైంటిస్టుల సూచనలు**

**మేడారం, ప్రభాతవార్త :**



ఏజెన్సీ ప్రాంతంలోని అడవుల్లో ఎన్నోన్నో అందాలున్నాయని అడవులను చూసేందుకు రెండు కళ్ళు చాలవని పర్యాటకులు అంటు న్నారు. హైద్రాబాద్‌లోని స్వచ్ఛంద సంస్థ ఓ ప్రైవేటు హై స్కూల్‌కు చెందిన పరిశోధక విద్యార్థులు తాడ్వాయి అడవులను సందర్శి ంచారు. మూడు రోజులుగా తాడ్వాయి వన కుటీరాలు, దామరవాయిలోని రాకాసిగుహలు, కొండపర్తిలోని బ్యాక్‌బెర్రీ, జలగలంఛలోని అర్చి, మేడారంలోని సమీపంలోని కొంద్రేటి వాగు ఏరియాలు సందర్శించారు. తాడ్వాయి వన్యప్రాణి విభాగం రేంజర్ చౌకత్ అలీ ఆధ్వ ర్యంలో ఈ ఏరియాలను పర్యాటక పరిశోధన విద్యార్థులు సందర్శించారు. విద్యార్థుల ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ .. తాము ఎంతో కాలంగా తాడ్వాయి అ భ ´ య ా ర ´ ణ్యా న్ని సందర్శించి పరిశీలించాలని అనుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పైన తెలిపిన ఏరియాలలో రకరకాల జంతువులు విహరిస్తున్నాయని, అబ్బుర పరిచే పచ్చికబయళ్ళు ఎంతో బాగుంటాయన్నారు. అంతేకాకుండా దామరవాయిలోని రాకాసి గుహలు ఆదిమానవుడు నివసించినట్లు ఆనవాళ్ళు చూశామన్నారు. ఇంత చరిత్ర ఆదిమానవులు పుట్టుకతోనే అడవుల్లో నివసించే వారని ఈ గుహలను చూస్తే రాతియుగంలో మానవులు సంచరించి రాతితో పనిముట్టు చేసినట్లుగా ఆనవాళ్ళు లభించాయన్నారు. అదేవిధంగా చింతలమోరి వద్ద వందలాది ఔషధ గుణాలు కల మొక్కలు చూశామన్నారు. ఈ ఔషధ గుణాల మొక్కలతో జీవ వైవిధ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. వైల్డ్ లెఫ్ డివిజన్ అధికారి రాహుల్‌కిషన్‌జాదవ్, అనుజ్ అగర్వాల్, డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు టూరిజం విద్యార్థులకు అడవుల్లోకి తీసుకుని వెళ్ళి వాటి ఆవశ్యకతపై వివరించినట్లు ఎఫ్ఆర్‌వో చౌకత్‌అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ స్కూల్ టీచర్‌లు రమాదేవి, ఉమారాణి, వందమంది విద్యార్థులు అడవి శాఖ అధికారులు లింగయ్యనాయక్, డిప్యూటీ రేంజర్ శ్రీనివాస్, బీట్ అధికారి నవ్య, ఎస్‌హెచ్‌వో పాల్గొన్నారు.

# కస్తూర్బాలో విద్యార్థినీలకు అవగాహన సదస్సు

**చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్క రించుకొని జయముఖి ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండ´లంలోని కేజీబీవీలో రుతుస్రావం- పరిశుభ్రత అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా డీ విద్యార్థినీలు మాట్లాడుతూ రుత్రస్రావం అనేది ఒక సహజ సిద్ధమైన శరీర లక్షణం ఈ విషయంలో ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలు ఆహార నియమాలు పాటించాలో అవగాహన కల్పించారు. అలాగే శానిటరీ ప్యాడ్స్ వాడడం వలన కలిగే ప్రయోజనాలు, హ్యాండ్ వాషింగ్ యొక్క ప్రాముఖ్యత ఆ సమయంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ పీవో అశ్విన్‌కుమార్, పాఠశాల సీఆర్‌టీ ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, సుజాత, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఎన్నికల పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



ఎన్నికల పోలింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర అన్నారు.శనివారం రోజున గొల్లపెల్లి,చిల్వాకోడూర్,ధర్మారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో వసతులు,బ్యారికేడ్ ఏర్పాట్లు,పోల్ చిట్టీల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఆయన వెంట పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్ పాల్గొన్నారు.అనంతరం పవిత్ర కోటిలింగాల దర్శనం చేసుకున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ 29వ వార్డు కౌన్సిలర్ పంబాల రాము తండ్రి నారాయణ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఆయన వెంట అలువాల లచ్చన్న,జైనపురం రాజేంధర్,జంగిలి రాజేష్,కుక్కల శ్రీకాంత్(టిల్లు),అల్లాల ఆనంద్‌రావు,బండారి విజయ్, భీమ్‌రాజ్,తదితరులు ఉన్నారు.

# కుల సంఘాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



కుల సంఘాల అభివృద్ధి బిఆర్ఎస్ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్‌లో శివసత్తుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఆర్య సంఘ ఆత్మీయ సమ్మేళనంలో జగిత్యాల పట్టణంలోని నారాయణ దాసు ఆశ్రమంలో జగిత్యాల పట్టణ వైశ్య సంఘ సభ్యులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

# కార్మికుల శ్రేయస్సు ముఖ్యం : ఎండి చాంద్‌ఖాన్

బీబీనగర్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

కార్మికుల శ్రేయస్సు ముఖ్యమని హిందుస్థాన్ సానిటరీ వేర్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎండి.చాంద్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు తనపై తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, నేనెప్పుడైనా కార్మికుల పక్షాన నిలబడ్డానన్నారు. కార్మికుల సంక్షేమమే తన లక్ష్యమన్నారు. తాను పార్టీ మారినా నిరంతరం కార్మికుల కోసం పని చేసా నన్నారు. కార్మిక సంఘంనకు తాను పార్టలో కొనసాగడానికి సంబంధం లేదన్నారు. తాను పార్టీ మారే విషయాన్ని కార్మిక సంఘం అధినాయ కత్వానికి తెలియజేసిన తర్వాతనే తాను పార్టీ మారినట్లు తెలిపారు. తనపై కార్మిక సంఘం అధినాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కార్మికులను అయోమయంలో పెట్టేందుకు కొంత మంది కాంగ్రెస్ నాయకులు పనికట్టుకుని ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి నాయకులపై చట్టపరమైన చర్యలకు ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు.




# అయ్యప్ప స్వాములకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 25 (ప్రభాతవార్త)



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవా లయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం మొగుదాల హర్షిని జన్మదినం సందర్భంగా మొగుదాల రమేష్‌గౌడ్ అయ్యప్ప స్వాము లకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఆలయ మాజీ అధ్యక్షులు బొబ్బి ళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అలుగుబెల్లి అనిల్‌కుమార్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, తిరందాసు జగన్నాథం, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లోకి యువజనుల ఆహ్వానం

బీబీనగర్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో శనివారం గుర్రాలదండి గ్రామ పంచాయతీలోని మక్త నాయక్ తండాకు చెందిన పలువురు యువజనులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిరంతరం పాటుపడ్డారని, మరింత అభివృద్ధి చెందేందుకు శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో ధరావత్ శ్రీకాంత్, చంద్రకాంత్, నరేష్, రాజు, అనిల్, సందీప్, ధరావత్ చరణ్, నగేష్, పవన్, వంశీ, లోకేష్, దుర్గా ప్రసాద్, మహేష్, పరమేష్, సురేష్, సాయి, సాగర్, నవీన్, ప్రవీణ్‌లు ఉండగా కార్యక్రమంలో ఉప సర్పంచు వంగూరు శ్రీనివాస్, వార్డు సభ్యులు కాటేపల్లి నాగేష్ తదితరులున్నారు.



# ఖుదాభక్షుపల్లిలో కాంగ్రెస్ వర్గపోరు మధ్య సీపీఐ ముమ్మర ప్రచారం హవా...!!

మర్రిగూడ, నవంబర్ 25 (ప్రభాతవార్త)



మండలంలోని ఖుదాభక్షుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ కార్యకర్తలు, నాయకులు శనివారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, గ్రామ మాజీ ఎంపిటిసి చిరగోని బలరాం, గ్రామశాఖ సహాయ కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు నెలకొన్నట్లు గ్రామస్తులు బాహాటంగానే పేర్కొంటున్నారు. గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేపట్టకపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్, సిపిఐల మద్దతు నెలకొన్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సీపీఐ నాయకులు, కార్యకర్తలు మాత్రం గ్రామంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టడం కొసమెరుపు.

# అద్దంకికి ఆత్మీయ సత్కారం

నార్కట్‌పల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ గౌరవ సలహాదారు , ఆలయ మహా మండప దాత మరియు సింహద్వార దాత అయినటువంటి ప్రముఖ సాహితీవేత్త అద్దంకి కృష్ణమాచారి ఇటీవలి మనం ఫౌండేషన్ నుండి గౌరవ డాక్టరేట్ పొందిన నేపథ్యంలో ఆయనకు ఆదివారం ఆలయ ఆవరణలో ఆత్మీయ సన్మానం నిర్వహిస్తున్నామని, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఆత్మీయులు, సాహితీవేత్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఆలయ కమిటీ సభాధ్యక్షులు పెందోట సోమయ్య, ముఖ్య అతిథులు డా॥కూరెళ్ళ విఠలాచారి, ప్రముఖ సాహితీ వేత్త, ఆత్మీయ అతిథులు భేతోజు సత్యనారాయణ సిద్ధాంతి ప్రముఖ పంచాంగ కర్త ,దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రధానార్చకులు మల్లాచార్యులు, చిట్యాల మండలం మూసిగూడెం శ్రీశ్రీ శివాలయం ప్రధానార్చకులు నాగార్జున సత్యనారాయణ శర్మ, సీనియర్ జర్నలిస్టు అబ్బోజు మదనాచారిలు పాల్గొననున్నారని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# దేవాలయంలో ఘనంగా జెండా పూజ

నార్కట్‌పల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త)

హిందువు సంస్కృతికి ప్రతీక అయినటువంటి ఓంకారాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలన్న సంకల్పంతో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కార్తీకమాసోత్స వాలలో భాగంగా మండల కేంద్రంలో బస్టాండ్ వెనుకగల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం ఘనంగా జెండా పూజను నిర్వహించారు. శ్రీ రామ జయరాయ జయజయరామ అనే శ్లోకాన్ని పఠిస్తూ జెండాలతో దేవాలయంలో ప్రదక్షిణలు చేసి అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జెండాలను భక్తులకు పంపిణీ చేశారు.



# పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలి

బీబీనగర్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలని జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. శనివారం వడ్డెర సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులు కలిసి వడ్డెరుల సంఘం పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు గొలుసుల కనకయ్య, వలిగొండ మండల అధ్యక్షులు పీట్ల మల్లేశం, నాయకులు పాలకొల్లు ఆంజనేయులు, రాచమల్ల శ్రీనివాసులు, ఆకుల ప్రభాకర్, గుర్రాల దండి సర్పంచు లాలూ నాయక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సహకరించాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త)



ఈ నెల 30న జరుగనున్న తెలంగాణ అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అతి సమస్యాత్మక గ్రామంగా గుర్తించబడినటువంటి బ్రాహ్మణ వెల్లెంల మరియు కొత్తగూడెం గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని ప్రజలు కూడా తమకు సహకరించాలని నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, నార్కట్‌పల్లి సిఐ సురేందర్ మరియు స్థానిక ఎస్సై సైదాబాబులు గ్రామ ప్రజలను కోరారు. శనివారం గ్రామంలో 65 మంది కేంద్ర బలగాలతో కలిసి ఆయా గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన అనంతరం వెల్లెంల గ్రామంలో గ్రామపంచాయితీ దగ్గర అన్ని పార్టీల కార్యకర్తలు, ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా మెసేజ్‌లు పెట్టవద్దని సూచించారు.

# ఎరుగండ్లపల్లి ఎంపిటిసి పరిధిలో బిజెపి ఇంటింటి ప్రచారం

మర్రిగూడ, నవంబర్ 25 (ప్రభాతవార్త)



మండలంలోని ఎరుగండ్లపల్లి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలోని అజిలాపురం, నర్సింహాపురం గ్రామాల్లో శనివారం బిజెపి నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అజిలాపురం మాజీ సర్పంచ్ లాలునాయక్, ఎరుగండ్లపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి పంగ యాదయ్య, మహేష్, శోభన్‌బాబు, మహిళలు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డిని గెలిపించాలని వేడుకున్నారు.

# తనపై కేసులు పెట్టినప్పటికీ ప్రజల వెంటే ఉన్నాను

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త :**
ధర్మపురి నియోజకవర్గ ప్రజల పక్షాన గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న పోరాటంలో తనపై 16 కేసులు నమోదు అయ్యాయని,తనపై కేసులు పెట్టినప్పటికీ ప్రజల వెంటనే ఉన్నానని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి మండల కేంద్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో శనివారం మహిళలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించగా, లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇప్పటి వరకు 6 సార్లు గెలిచి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని,తను 3 సార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయానని,ప్రజలు ఆశీర్వదించి తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.తిరిగి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని పేర్కొన్నారు.బారాసా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి చెందలేదని,ధర్మపురిని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసే విషయంలో మంత్రి విఫలమయ్యారని,ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సైతం ఏర్పాటు చేయలేదని,బస్సు డిపో రాలేదని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ధర్మపురి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అడ్లూరి సభకు అదిరిపోయిన జనం

## గెలుపు తథ్యమని తేల్చి చెప్పి బుగ్గారం

**బుగ్గారం,ప్రభాతవార్త :**
ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం బుగ్గారంలో నిర్వహించిన ప్రచార సభకు అదిరిపోయే జనం హాజరయ్యారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు,కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ఓపికతో గంటల పాటు ఆసీనులై అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గెలుపు ఖాయమని తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఆరు గార్యంటీ పథకాలను వివరించారు.మీ అందరూ నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రాదేయపడ్డారు.గత ఎన్నికల్లో కూడా మీరు గెలిపిస్తే నా గెలుపును కొప్పుల ఈశ్వర్ దొంగ తనంగా తారుమారు చేశారని ఆరోపించారు.లక్ష్మణ్‌కుమార్ సతీమణి ప్రసంగిస్తూ జరిగిన అన్యాయాన్ని,గత నాలుగు సార్లు ఎన్నికల్లో ఓడిపోయిన విధానాన్ని భావోద్వేగంతో వివరించగా సభకు హాజరైన మహిళలు,కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కంట కన్నీరు గార్చారు.తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ ద్వారా సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నామని అందరం కలిసి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా



కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ పదేండ్ల పాలనలో జరిగిన అన్యాయాలు,అక్రమాలు,దోపిడి,నిర్బంధాలు,చిత్ర హింసలు,ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో సమస్యలను,బిఆర్ఎస్ నాయకులు ఆగడాలను, అరాచకాలను వివరించారు.ఈ సభలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, తెలంగాణ జన సమితి ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి రామగిరి సంతోష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నగునూరి నర్సగౌడ్, రామగౌడ్, మసర్తి రాజిరెడ్డి,శీగిరి అంజన్న,జంగ శ్రీనివాస్,కండ్లే మదన్, చిట్ల విజయ్, బత్తుల తిరుపతి,గోవిందుల రమణ,చారి,తాడేపు లింగన్న, రెంటం శ్రీధర్, వెంకన్న, లచ్చున్న, రాజన్న, రాజమల్లు, అంజన్న, వెంకన్న, పోచమల్లు,తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

**జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :**
ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ బాధ్యతా యుతంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని స్వీప్‌నోడల్ ఆఫీసర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని జనగామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్స్ (జిప్స్)లో కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటుహక్కు వినియోగంపై చైతన్య కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించు కోవాలని కోరారు. రాజుల కాలంలో ఓటుహక్కు కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే ఉండేదని గుర్తుచేస్తూ ప్రస్తుత అర్హులైన పౌరులందరికి ఓటుహక్కు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఏడాదిలో నాలుగుసార్లు ఓటుహక్కు నమోదుకే అవకాశం ఉంటుందన్నారు. ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు అని తెలిపారు. యువత ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండి ఓటుహక్కు వినియోగి ంచుకోవాలని, ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనే విధంగా తమతోటి వారిని సైతం చైతన్యం రచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీపీఆర్వో పి.రాజేంద్రప్ర సాద్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బి.విజయ్ కుమార్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి ఓటు వినియోగం, ప్రాముఖ్యతపై ప్రసంగిం చారు. అనంతరం




ఓటుహక్కు వినియోగం సమా జంలో యువత పాత్ర నే అంశంపై ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రసంగాలకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఓటు ప్రాధాన్యతపై కార్యక్రమాలు నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎ.రాము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం

**చిల్పూర్, నవంబరు 25 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వం^స్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు వరంగల్ వాస్తవ్యులు మొకాళ్ల సుధాకర్‌రెడ్డి- రజనీ, శ్రవైట్ల వెంకటేశ్వర్లు-నిర్మల కుటుంబ సభ్యులు పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# పేద వారికి దుప్పట్ల పంపిణీ



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
జగిత్యాల శ్రీ పార్వతి పరమేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మిషన్ కాంపౌండ్ ఏరియాలో నివాసం ఉంటున్న పేద ప్రజలకు చలికాలంలో వాడుకునే విధంగా దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో దూకి వ్యక్తి ఆత్మహత్య



**ధర్మపురి,ప్రభాతవార్త :**
మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్సై దత్తాద్రి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన ఆకుల రమేష్ గత కొంతకాలం నుండి ముంబై వెళ్తూ కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ముంబైలో ఉండగానే మద్యానికి బానిసైన రమేష్ తిరిగి స్వంత ఊరికి వచ్చాడు.కాగా ఈనెల 24న రాయపట్నం గ్రామ సమీపాన గల బ్రిడ్జిపై నుండి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.రమేష్ మృతదేహం ఈనెల 25న నదిలో తేలగా స్థానికులు పోలీస్ సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని,మృతదేహాన్ని బయటికి తీయించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**ధర్మపురి,ప్రభాతవార్త :**
ధర్మపురి మండలంలోని రాయపట్నం వద్ద శుక్రవారం రాత్రి ఓ వ్యక్తి అక్రమంగా మద్యాన్ని తరలిస్తుండగా మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు.అబ్కారీ శాఖ సిఐ ముత్యం శనివారం తెలిపారు.రాయపట్నం వద్ద రాత్రి వేళలో విధులు నిర్వహిస్తున్న సమయంలో శంకరయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై అక్రమంగా మద్యాన్ని తరలిస్తుండగా,పట్టుకోవడం జరిగిందని,రూ.3700 విలువగల మద్యంతోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరచుకోవడం జరిగిందని అలాగే శంకరయ్యపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# ఓటు అవగాహన కార్యక్రమంపై విద్యార్థుల ర్యాలీ

**జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :**
ఓటు అవగాహన కార్యక్రమంపై జనగామ జిల్లాకేంద్రంలోని శామీం^పేట గ్రామంలో తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఓటు అవగాహన ర్యాలీలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో ఓటు అవగాహన కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ఓటు నోటుకోసం కాదు మా భవితకోసం, కులం, మతం చూసి కాదు మంచి వ్యక్తిత్వం చూసి ఓటు వేయాలని, అందరం ఓటువేద్దాం.. మంచి సమాజాన్ని నిర్మిద్దాం.. మొదలగు నినాదాలతో ప్లకార్డులతో వినూత్నంగా ప్రజలను చైతన్యపరుస్తూ ర్యాలీ నిర్వహించారు.

# మంథనిలో రౌడీ రాజ్యం నడుస్తుంది

### ప్రశ్నించిన వారిపైన భౌతిక దాడులు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేస్తా

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో రౌడీ రాజ్యం నడుస్తుందని ఇక్కడ అవినీతి అక్రమాలను ప్రశ్నించిన వారిపైన బిఆర్ఎస్ నాయకులు భౌతికదాడులకు తెగబడుతున్నారని ఇలాంటి వాటికి ప్రజలు చరమగీతం పాడాలని అదేవిధంగా చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రారంభించి ఏడాదిలోపల పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించి రైతులను అన్నివిధాలుగా ఆదుకొంటామని మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని నియోజవర్గంలోని కాటారం మండలంలోని మర్రిపల్లి, ప్రతాపగిరి, బొప్పారం, శ్రీనివాసుని పల్లె, దంతలపల్లి, మహాముత్తారం మండలం ములుగువెల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నిక ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు గ్రామాల్లో ప్రజలు, మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ప్రశ్నించిన వారిపైన భౌతికదాడులు చేస్తూ నడిరోడ్డుపైన కిరాతకంగా హతమారుస్తున్నారని ఆయన అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి ప్రాజెక్టును ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్డుకున్నాడని ఆయన అన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి ఈప్రాంత రైతులను ఆదుకుంటామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా బ్యాక్‌వాటర్‌తో నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం ఇంతవరకు పరిహారం ఇవ్వలేదని దీనితో చాలామంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ముంపు సమస్యలు భవిష్యత్తులో తలెత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కార మార్గం చూస్తామన్నారు. అదేవిదంగా సిరిపురం నుండి అంబట్‌పల్లి వరకు గోదావరినదికి కరకట్టల నిర్మాణం చేపట్టుతామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కొత్తగా ఎవరికి రేషన్‌కార్డు ఇవ్వలేదని రేషన్ దుకాణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 9రకాల నిత్యవసర సరుకులు బంద్ చేశారన్నారు. రేషన్‌దుకాణాలు కేవలం బియ్యం దుకాణాలుగా మారాయన్నారు. రాష్ట్ర ప్రజలకు పూర్తిస్థాయిలో అభివృద్ధి సంక్షేమం దరిచేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అవినీతి మయమైన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని అదేవిధంగా ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలకు అండగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతుందని కెసిఆర్ మాయ మాటలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిత్యవసర దరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రూ. 185కే అమ్మ హస్తం పేరుతో నిత్యవసర సరుకులు అందించామన్నారు. రేషన్‌షాపు కేవలం బియ్యం దుకాణంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్‌షాపుల్లో సన్నబియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందిస్తామన్నారు. అర్హులందరికి రేషన్‌కార్డులు పార్టీలకు అతీతంగా అందిస్తామన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్సీడీ ఇచ్చే విదంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా మహిళలకు రూ.500 గ్యాస్ సిలెండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. మహిలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళలకు నెలకు రూ. 2,500, రైతు భరోసాకింద రూ.2లక్షలు రుణమాఫీ, ఎకరానికి రూ. 15వేలు, కౌలు రైతుకు రూ.12వేలు వరిపంటకు రూ.500 బోనస్ అందించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచితం అందించటం జరుగుతుందన్నారు. ఇల్లులేని వారికి ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మాణం కోసం రూ.5లక్షలు అందించటం జరుగుతుందన్నారు. ఉద్యమకారులకు ఇంటిస్థలం, యువవికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల వరకు భరోసా కార్డును అందిస్తుందన్నారు.నిరుద్యోగులకు భృతి వారికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కెసిఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా నేడు మంథనిలో అంబేద్కర్ మనుమని రోడ్‌షో

### దళిత బహుజనులందరు పాల్గొని విజయవంతం చేయండి

### ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ శ్యాంసుందర్

మంథని - ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ నియంతలపాలనకు వ్యతిరేకంగా మంథనిలో జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా బహుజనులందరిని ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సహకరించే విధంగా నేడు మంథని నియోజకవర్గానికి బాబాసాహెబ్ అంబేద్కర్ మనుమడు యశ్వంత్ అంబేద్కర్ రానున్నాడని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వర్ష శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మండల అధికార ప్రతినిధి బూడిద శంకర్ తెలిపారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించటంతో పాటు మంథని నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలు అందరిని ఏకం చేసే విధంగా యశ్వంత్ అంబేద్కర్ రోడ్ షోలు ఉంటాయన్నారు. మంథనిలో ఉదయం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇక్కడ మీడియాతో మాట్లాడుతాడని అదేవిధంగా కాటారంలో రోడ్‌షో ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలిస్తున్న నియంత పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలు తమ ఓటును వేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే విధంగా చూడాలన్నారు. మంథని గడ్డమీద నుండి తెలంగాణ ప్రభుత్వం నియంత పాలన గురించి అంబేద్కర్ మనుమడు మాట్లా డుతాడన్నారు. ఈ కార్యక్రమాలను మంథని నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు మంథని రాకేష్, కండె పోచం,, కుక్క రవి, ఎడవేన సంపత్, మంథని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## పోస్టల్ బ్యాలెట్ వినియోగ తేదీని పొడగించాలి

జనగామ, నవంబరు 25 ప్రభాతవార్త :

అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో పోలింగ్ సిబ్బందికి ఇచ్చే పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి గడువు తేదీని పెంచాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు కోరారు. శనివారం పోలింగ్‌కు సంబంధించిన సమస్యల మీద జిల్లా కలెక్టర్‌కు టీఎస్‌యుటీఎఫ్ జిల్లా నాయకత్వం ప్రాతినిధ్యం కలెక్టర్ కార్యాలయం ఏవో రవీందర్‌కు వినతిపత్రం అందచేశారు. పోస్టల్ బ్యాలెట్‌కొరకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులలో కొందరికి ఇప్పటికి బ్యాలెట్ పేపర్స్ రానందువల్ల గడువు తేదీని పొడగించాలని 29వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో కూడా ఓటువేసే అవకాశం కల్పించాలని, ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు నిబంధనల మేరకు టీఏ, డీఏలు ఇవ్వడంతోపాటు పనిచేసే చోటు నుంచి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు 30కి.మీ.దాటిన సిబ్బందికి అదనంగా కి.మీ.నకు 7.50చొప్పున అందచేయాలని కోరారు.




## ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షునిగా కెక్కెర్ల సందీప్



మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ బి బ్లాక్ అధ్యక్షునిగా కెక్కెర్ల సందీప్‌గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నియమించారు. ఈమేరకు శనివారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు నియామక పత్రాన్ని సందీప్‌గౌడ్‌కు అందించారు. కాగా తనకు నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షునిగా నియమించటానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, శ్రీనుబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్‌గౌడ్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శివ నూకల బానయ్య, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మంథని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాదల కోసం విరాళం పోగు చేసి అందించిన చిన్నారి




మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో రెండవ తరగతి చదువుతున్న చిన్నారి రౌతు అక్షయని సేకరించి విరాళాలను శనివారం పాఠశాల ప్రిన్సిపాల్‌కు అందించింది. ఎండిహెచ్ డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ సంస్థ కోసం రూ.3వేలు విరాళాలు సేకరించి అందించింది. చిన్నతనం నుండి సేవాభావం కల్గి ఉన్న చిన్నారి అక్షయనికి పాఠశాల యాజమాన్యం సంస్థ నిర్వాహకులు మెడల్, షీల్డు,సర్టిఫికేట్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులు చదువుతో పాటు సేవాభావం కల్గిఉండే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. అక్షయని తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు అభినందించారు.

## రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులపై విద్యార్థులకు అవగాహన సదస్సు

జనగామ టౌన్, ప్రభాతవార్త :

రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల గురించి జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అవగాహన కల్పించారు. జనగామ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో నేషనల్ లీగల్‌డే/ సం విధాన్ డే సందర్భంగా శనివారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి విక్రమ్ విద్యార్థులతో మాట్లాడుతూ రాజ్యాంగం ఎందుకు ఏర్పడింది, రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఆర్టికల్ 12 నుంచి 35వరకు ఉన్న హక్కుల గురించి వివరించారు. ఆర్టికల్ 14చట్టం ముందు అందరూ సమానులేనని అదేవిధంగా ఆర్టికల్ 19స్వేచ్ఛ స్వతంత్రపు హక్కు గురించి ముఖ్యంగా ఆర్టికల్ 21(ఏ) విద్యాహక్కు గురించి విద్యార్థులకు వివరించారు. ఆర్టికల్ 24బాల కార్మిక వ్యవస్థ నిషేధం గురించి తెలిపారు.

# ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**మంథని - ప్రభాతవార్త:** ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని అదేవిధంగా కౌంటింగ్ నిర్వాహణ ఏర్పాట్లను సత్వరంగా చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనిదారం రామగిరి మండలం జెఎన్‌టియు కళాశాలలో మంథని నియోజకవర్గం ఈవిఎం యంత్రాల కమిషన్ల ప్రక్రియతో పాటు కౌంటింగ్ నిర్వాహణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గం పరిధిలోని 288 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి 25 శాతం అదనంగా బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లు 40శాతం అదనంగా వివి ప్యాట్లు కమీషనింగ్ చేస్తున్నామని తెలిపారు. ఈవిఎం యంత్రాలను కమీషనింగ్ చేసే సమయంలో ఈవిఎం వివి ప్యాట్ల నంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని కమీషనింగ్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ నిరా ్వహణకు ముందుగా డ్రైరన్ కౌంటింగ్ నిర్వహించే విధంగా అధికారులు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. కౌంటింగ్ కే ంద్రాల్లో ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యే ్యక గదులు ఏర్పాటు చేయాలని అందులో అవసరమైన మేర వసతులు వేగవంతమైన ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. కౌంటింగ్ రూంలకు సిబ్బంది, ఏజెంట్లు వచ్చేందుకు వేరు వేరు దారులు బారికేట్లు ఏర్పాట్లు పూర్తి చేసి డ్రైరన్ కౌంటింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్, తాహసీల్దార్లు, డిటి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు బీఆర్ఎస్‌తోనే సాధ్యం : ఎమ్మెల్సీ కవిత

**- సంజయ్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి**

**- కారు గుర్తుకు ఓటు వేయండి.. సంజయ్‌ను ఎమ్మెల్యే, కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయండి**



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని, సంక్షేమ పథకాల అమలు బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. పట్టణంలోని నంది చౌరస్తా నుండి వేంకటేశ్వరాలయం, కార్గిల్ చౌరస్తా, చాకలి ఐలమ్మ, ఝాన్సీరోడ్, కల్లూర్ క్రాసింగ్ వద్ద స్ట్రీట్ కార్నర్ సమావేశాలు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో డాక్టర్ సంజయ్‌కుమార్ కేసీఆర్ వెంటే ఉండి ఆరోగ్యబాగోగులు చూసుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్‌దారులకు ఈ సారి గెలిస్తే రూ. 5వేల పెన్షన్లు అందజేస్తామన్నారు. రేషన్ దుకాణాల్లో సన్నం బియ్యం పంపిణీ, బీడీ కార్మికులకు ఎలాంటి కటాఫ్ సమయం లేకుండా పెన్షన్లు అందజేత, నూతన రేషన్ కార్డులు, ఆస్పత్రులో రూ. 15లక్షల వరకు ఉచిత వైద్యం అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మదిలో తెలంగాణ ప్రజల బాగోగులు తప్పా మరే ఆలోచన లేదన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని మూయించిందే బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలేనని, మళ్లీ బీజేపీ, కా ంగ్రెస్ నాయకులే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామి ఇవ్వడం హాస్యస్పదంగా ఉందన్నారు. కోరుట్ల ఎమ్మె ల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కోరుట్ల నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ ఎన్నికల్లో సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ 1గా నిలుపుతారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల నేపథ ్యంలో భాగాగానే ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దన్నారు. కోరుట్ల పట్టణంలో జంబిగద్దె ప్రాంతంలో సుమారు వెయ్యి ప్లాట్లు ఏర్పాటు చేశామని, ఎమ్మె ల్యేగా గెలిచిన వెంటనే లాటరీ ద్వారా వెయ్యి మంది లబ్దిదారులకు ప్లాట్లు అందించి, రూ. 3లక్షలతో ఇండ్ల నిర్మాణం చేపడుతామన్నారు. అనంతరం బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, బీజేపీ కౌన్సిలర్లు ఆలేఖ్య మురళి, దాసరి సునీతలు వారితో పాటూ 2వందలకు పైగా నాయకులు బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్సీ కవిత ఆహ్వానించారు. కోరుట్లలో బీజేపీకి చెందిన నాయకులంతా బీఆర్ఎస్‌లో చేరగా, కోరుట్ల పట్టణంలో బీజేపీ పార్టీ ఖాళీ అయ్యిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మె ల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, జడ్పీ చైర్మెన్ దావ వసంత, మున్సి పల్ చైర్మెన్ అన్న ం లావణ్యఅనీల్, పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్‌లతో పాటూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# నేడు వేములవాడలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**- భారీ జన సమీకరణపై దృష్టి**

**- ఏర్పాట్లు పూర్తి చేసిన నాయకులు**

**- హాజరు కానున్న సిఎం కేసీఆర్**



**వేములవాడ, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావుకు మద్దతుగా ఆదివారం వేములవాడలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరు కానున్నారు. మధ్యాహ్నం 2గంటల 30 నిమిషాలకు ప్రారంభమయ్యే ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులోని కోర్టు పక్కన ప్రజా ఆశీర్వాద సభను ఏర్పాటు చేస్తున్నారు. సభ నిర్వహణ కోసం దాదాపు 10 ఎకరాల స్థలాన్ని చదును చేశారు. పెద్ద సంఖ్యలో జనాన్ని సమీకరించేందుకు ఎమ్మెల్యే రమేష్‌బాబు, బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లు చేశారు. వేములవాడ నియోజక వర్గంలోని ఒక మున్సిపాలిటీ, 7 మండలాల నుంచి జనాన్ని సమీకరించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారు. సభా స్థలంలో దాదాపు 20వేల కుర్చీలను ఏర్పాటు చేస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి డ్రై డే నిర్వహణ

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

**- ఆ 48 గంటలు ఎన్నికల సంబంధించిన వార్తలు ప్రచురించడానికి వీలు లేదు**

**- పోలింగ్ రోజు పత్రికలలో జారీ చేసే ఎన్నికల సంబంధింత ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పని**



**కరీంనగర్ ప్రభాతవార్త:** పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి జిల్లాలో డ్రై డే తూచ తప్పకుండా పాటించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలో ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా నవంబర్ 28 సాయంత్రం 5 గంటల నుంచి సైలెన్స్ పిరియడ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైలెన్స్ పిరియడ్‌లో ఎలాంటి సర్వేలు, ఒపినియన్ పోల్స్, నాయకుల ఇంటర్వ్యూ, ఎన్నికల చర్చలు, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలులేదని, నవంబర్ 30న పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలో జారీ కోసం ముందస్తుగా ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎవరైనా వ్యక్తులు లేదా పార్టీలు ఎగ్జిట్ పోల్ నిర్వహించడం, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లడం నిషేధించినందున అట్టి ఉత్తర్వులను ఉల్లంఘించిన ఎలక్ట్రోరోల్ చట్టం ప్రకారం రెండేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండు ఉంటాయని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 1(బి) ప్రకారం సాధారణ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30 సాయంత్రం ఐదు గంటలకు ముందు 48 గంటలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సమాచారం, ఓపీనియన్ పోల్ లేదా ఇతర పోల్ సర్వేల ఫలితాలను ప్రదర్శించడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పిరియడ్‌లో మద్యం విక్రయాలకు పూర్తిగా నిషేధించడం జరిగిందని, మద్యం షాపులు, బార్లు, రెస్టారెంట్లు ఆ సమయంలో విక్రయాలు జరపరాదని, కార్యకలాపాలు మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపింది కేసీఆర్

**- బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల కొరకు మానవత వాదిగా అండగా నిలుస్తున్నారని, గత 60సంవత్సరాలుగా ఏ పాలక ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఆలోచించిన దాఖలాలు లేవని, దివ్యాంగులు సంఘంలో గౌరవంగా బతికేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలు చేసి, దేశంలో ఎక్కడ లేని విధంగా వారికి నెలకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపిన మహానీయుడని, హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్‌లోని వెంకటసాయి గార్డెన్‌లో జరిగిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి కౌశిక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలిచి, మూడోవ సారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరువేల రూపాయల పెన్షన్ చెల్లించడం జరుగుతుందని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. దివ్యాంగులకు ఆరోగ్యశ్రీని 5-15లక్షల రూపాయలకు, సౌభాగ్యలక్ష్మి పేరుతో అర్హులైన మహిళలందరికి ప్రతినెల 3000 రూపాయలు అందిస్తామని కౌశిక్‌రెడ్డి అన్నారు. గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతుభీమా మాదిరిగానే, కేసిఆర్ భీమా పథకం కింద రేషన్ కార్డులు కల్గిన 96లక్షల కుటుంబాలకు ఏదైన జరిగి ఆ కుటుంబంలో ఎవరైన మరణిస్తే 5లక్షల రూపాయల భీమా మొత్తాన్ని అందించనున్నట్లు కౌశిక్‌రెడ్డి తెలిపారు. అన్నపూర్ణ పథకం కింద రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి జనవరి 1వ తేదీ నుండి సన్నబియ్యం కేసిఆర్ అందియబోతున్నాడని, అదే విధంగా దివ్యాంగుల కోసం ప్రభుత్వం అన్ని విధాల ఆలోచనలు చేస్తున్నదని, అలాంటి ప్రభుత్వాన్ని దివ్యాంగులు పెద్ద మనస్సు తో ఆశీర్వదించాలని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి కేసిఆర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు రమాదేవి, పావనిలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి..

శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి సెక్టోరల్ అధికారి పది నుండి పదిహేను పోలింగ్ కేంద్రాలు ఉంటాయని, సెక్టోరల్ అధికారులకు అందుబాటులో బీఎల్‌ఓ, ఎంపీడీఓలు అందుబాటులో ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ఈవిఎం సమస్యలు వస్తే వెంటనే సరిచేసి ఇవ్వాలని, సమస్య పరిష్కారం కాకపోతే ఈవిఎంను మార్చాలని సూచించారు. ప్రతి సెక్టోరల్ అధికారి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను కనీసం 3 సార్లైన సందర్శించి అవసరమైన మౌళిక వసతులన్నీ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఎవైన ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలని, పోలింగ్ ముగిసిన తరువాత ఎన్నికల యంత్రాలను జాగ్రత్తగా పోలీసు భద్రతతో ఆయా నియోజకవర్గాల రిసెప్షన్ సెంటర్లకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మాధవి, మాస్టర్ ట్రైనర్లు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

